జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :293 పేజీలు 8 వెల : 5 మంగళవారం 01 జూలై 2025






వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

ప్రకటనదారులకు విజ్ఞప్తి...






# క్వాంటమ్ కంప్యూటింగ్‌ను అందిపుచ్చుకోవాలి

- అమెరికా సిలికాన్ వ్యాలీ లాగే మన క్వాంటమ్ వ్యాలీ
- ఐటీపై ఆలోచన చేస్తే చాలదు...
- ఎకోసిస్టమ్ క్రియేట్ చేయాలి
- వాట్సాప్ చాట్ బోట్ ద్వారానే ప్రభుత్వ సర్వీసులు సేవలు
- గ్రీన్ ఎనర్జీలో ఏపీ చాలా బలంగా ఉంది
- ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా హైదరాబాద్
- ఎపి సిఎం చంద్రబాబు నాయుడు

విజయవాడ: క్వాంటమ్ కంప్యూటింగ్‌ను మనం అందిపుచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచించారు. 1990లలో ఇంటర్నెట్ వల్ల ప్రపంచం ఓ గ్లోబల్ విలేజ్‌గా మారిందని ఉద్ఘాటించారు. ఐటీపై ఆలోచన చేస్తే చాలదు... దానికి ఎకోసిస్టమ్ క్రియేట్ చేయాలని సూచించారు. ఇప్పుడు హైదరాబాద్ ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా మారిందని వెల్లడించారు. క్వాంటమ్ వ్యాలీపై విజయవాడలోని ఓ హోటల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నేషనల్ వర్క్‌షాప్ నిర్వహించారు. దీనికి ఐటీ, ఫార్మా, వాణిజ్య, నిర్మాణ రంగాలకు చెందిన దిగ్గజ కంపెనీల ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. 1995 టెక్నాలజీ రివెల్యూషన్‌ను ఇండియా పొందింది.. దానిలో తన పాత్ర కూడా ఉందని గుర్తుచేసుకున్నారు సీఎం చంద్రబాబు.ఏపీకి ఎన్నో అడ్వాంటేజీలు ఉన్నాయని.. శ్రీహరికోట రాకెట్ లాంచింగ్ ఇక్కడే ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఏరోస్పేస్ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని అన్నారు. ఏపీ గ్రీన్ ఎనర్జీలో చాలా బలంగా ఉందని చెప్పారు. 1989లో కుప్పం నుంచి పోటీచేస్తూ ఒక పబ్లిక్ మీటింగ్‌లో తాను ఎలక్ట్రానిక్ ఎక్స్ఛేంజ్ తెస్తానని చెప్పానని.. అయితే ఆ విషయంతో తన ప్రత్యర్థులు తప్పుపట్టారని

మిగతా 2లో

# విధేయతకే బిజెపి పెద్దపీట



**తెలుగు రాష్ట్రాల్లో అధ్యక్షుల ఎన్నికలో ఇదే సూత్రం**

**తండ్రి తరవాత పార్టీ బాధ్యతలు చేపట్టబోతున్న మాధవ్**

అమరావతి: ఆంధ్రప్రదేశ్ బీజేపీకి కొత్త అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ బాధ్యతలు చేపట్టనున్నారు. దీంతో, పార్టీ విధేయులకు బీజేపీ పెద్దపీట వేస్తోందని మరోసారి రుజువైంది.. దశాబ్దాలు తరబడి పార్టీని నమ్ముకున్న వారికే పదవులు కట్టబెట్టుతోంది. అందులో భాగంగా తెలుగు రాష్ట్రాల అధ్యక్షులను ఎంపిక చేసింది. రాష్ట్ర నేతలు ఒకటి తలిస్తే.. హైకమాండ్ మరొకటి చేస్తోంది. ఇటు ఆంధ్రప్రదేశ్, అటు తెలంగాణ అధ్యక్షుల ఎంపికలో వ్యూహాత్మకంగా వ్యవహరించింది. సీనియర్లు, ఆశావహులకు షాకిస్తూ.. కొత్త అధ్యక్షులను ఎంపిక చేసింది. ఇక్కడ మాధవ్, తెలంగాణలో రాంచంద్రరావు లు ఇద్దరూ ఆదినుంచి పార్టీని అంటిపెట్టుకుని ఉన్నారు. వివిధ హోదాల్లో పార్టీకి సేవలు అందించారు. మాజీ ఎమ్మెల్సీ మాధవ్ తండ్రి చలపతిరావు కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడిగా పని చేశారు. ఇప్పుడు మాధవ్ అధ్యక్ష బాధ్యతలు చేపడితే.. తండ్రీ కొడుకులిద్దరూ రాష్ట్ర అధ్యక్షులుగా పని చేసినట్లవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇదో రికార్డు. మాధవ్ తండ్రి చలపతిరావు.. కాషాయ పార్టీకి తొలితరం నాయకుల్లో ఒకరు. ఆయన ఎమ్మెల్సీగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు తొలి బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. ప్రస్తుతం ఉన్న బీజేపీ సీనియర్ నేతలకు చలపతిరావు గురువులాంటి వారు. పీవీఎన్ మాధవ్ పూర్తి పేరు పోకల వంశీ నాగేంద్ర మాధవ్. 1973 ఆగష్టు 10వ తేదీన.. విశాఖ జిల్లా మద్దిలపాలెంలో జన్మించారు. మాధవ్ ఉన్నత విద్యావంతుడు. కాస్ట్ అకౌంటెంట్ కోర్సు చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయలో చదివారు. ఆయన రాజకీయ ప్రయాణం అఖిల భారత్ విద్యార్థి పరిషత్‌తో ప్రారంభమైంది. చిన్నప్పటి నుంచి రాష్ట్ర స్వయం సేవక్ సంఘ్‌లో చురుకుగా వ్యవహరించారు. విద్యార్థి నాయకుడుగా కెరీర్ ప్రారంభించిన మాధవ్.. యువ మోర్చాలో విద్యార్థి, సామాజిక అంశాలపై పోరాటం సాగించారు. ఆయన కుటుంబానికి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌తో పాటు బీజేపీతో విడదీయరాని అనుబంధం ఉంది. బీసీ సామాజిక వర్గానికి చెందిన పీవీఎన్ మాధవ్.. 2009లో తొలిసారి విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. అయితే ఆ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. 2017లో టీడీపీ-బీజేపీ-జనసేన బలపరచడంతో? ఉత్తరాంధ్ర జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో దిగారు. ఆ ఎన్నికల్లో విజయం సాధించడం తో? శాసనమండలిలో తొలిసారి అడుగు పెట్టారు. ద్వితీయ ప్రాధాన్యత ఓటులో మాధవ్ గెలుపు సాధ్యం అయింది. బీజేపీ ఎ÷-లోర్ లీడర్‌గానూ పని చేశారు.

ఆరేళ్లపాటు ఎమ్మెల్సీగా పనిచేసిన మాధవ్.. పార్టీకి నమ్మకస్తుడు. మాధవ్ పేరు అధ్యక్ష పీఠం కోసం గతంలో పరిశీలించినప్పటికీ సాధ్యం కాలేదు.



## పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

- మంటలు చెలరేగి పదిమంది దుర్మరణం
- వెంటనే సహాయక చర్యలకు దిగిన అధికారులు
- వివిధ ఆస్పత్రుల్లో క్షతగాత్రులకు చికిత్స

శిధిలాల కింద ఇంకా 15 మంది కార్మికులు చిక్కుకుపోయి ఉండొచ్చని అనుమానించడంవల్ల మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. గాయపడ్డ 38 మందిలో 20 మందిని చందానగర్ ప్రభుత్వాస్పత్రికి, మరో 18 మందిని ఇస్నాపూర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే 8 ఫైరింజన్లు ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తేవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

2లో..

## వృత్తి నైపుణ్య శ్రీవారి సేవకుల కోసం ప్రత్యేక యాప్



తిరుమల: వృత్తి నైపుణ్య శ్రీవారి సేవకుల కోసం నెల రోజుల్లో ప్రత్యేక అప్లికేషన్‌ను రూపొందించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో సోమవారం వృత్తి నిపుణుల శ్రీవారి సేవపై జేఈవో వీరబ్రహ్మంతో కలిసి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వృత్తి నిపుణులను శ్రీవారి సేవ ద్వారా తితిదేలో ముఖ్యమైన 10 విభాగాల్లో వారి సేవలను ఉపయోగించుకునేందుకు కార్యాచరణ రూపొందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు చెప్పారు. సాంకేతిక విభాగాల్లో కూడా సాంకేతిక నిపుణుల సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించామని చెప్పారు. ప్రతి విభాగంలో అవసరాన్ని బట్టి శ్రీవారి సేవ ద్వారా వృత్తి నైపుణ్య సేవకుల సేవలను వినియోగించేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించినట్లు వెంకయ్య చౌదరి తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వృత్తి నిపుణుల సేవలను వినియోగించుకుని భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ముందుగా ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని ప్రవేశపెట్టి, ఆ తర్వాత పూర్తిస్థాయిలో అమలు చేస్తామని వెల్లడించారు. త్వరలోనే దీనిపై విధివిధానాలు రూపొందించి సుస్థిర వ్యవస్థగా మార్చేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.



2లో..

## పార్టీ అధ్యక్ష పదవి ఎంపికవేళ

- బిజెపికి ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా
- కిషన్ రెడ్డిని కలిసి రాజీనామా లేఖ అందచేత
- మీకో దండం...మీ పార్టీకో దండం అంటూ వ్యాఖ్యలు



2లో..

## అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం


- నక్సల్స్‌లో చర్చలు జరపాలంటే ప్రోత్సహించినట్లా
- అమిత్ షా వ్యాఖ్యలపై మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్



## జగన్ తన పాలనలో పలు విప్లవాత్మక సంస్కరణలు

- డెలివరీ మెకానిజం అభివృద్ధి చేసిన ఘనత
- వైసిపిని సంస్థాగతంగా బలోపేతం చేయాలి
- పార్టీకి నిజమైన బలం కార్యకర్తలే
- మైనార్టీ విభాగం సమావేశంలో సజ్జల

## పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేం




దిల్లీ: పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు వచ్చాయని, అనుమతులు ఇవ్వాలంటే గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) తీర్పును పరిశీలించాల్సి ఉందని తెలిపింది. పర్యావరణ అనుమతులకు సీడబ్ల్యూసీని సంప్రదించడం అత్యవసరమని కమిటీ అభిప్రాయపడింది.ఏపీ పోలవరం-బనకచర్ల ప్రతిపాదనపై జీకే చక్రపాణి నేతృత్వంలోని ఈఏసీ ఈనెల 17న వర్చువల్‌గా సమావేశమై చర్చించింది. ఏపీ ప్రతిపాదనలతోపాటు అభ్యంతరాలను కూడా పరిగణనలోకి తీసుకుంది. ఈమెయిల్స్, వివిధ మార్గాల్లో వచ్చిన అభ్యంతరాలను పరిశీలించింది. బనకచర్ల ప్రాజెక్టు గోదావరి ట్రైబ్యునల్ 1980 తీర్పునకు విరుద్ధమంటూ ఫిర్యాదులు వచ్చాయని తెలిపింది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లో ముంపు సమస్య, న్యాయపరమైన వ్యవహారాలు ఉన్నాయని పేర్కొంది. సీడబ్ల్యూసీని సంప్రదించి వరదజలాలను సమగ్రంగా అంచనా వేయాలని కమిటీ సిఫార్సు చేసింది. పర్యావరణ ప్రభావ అంచనా, టీవోఆర్, అంతర్రాష్ట్ర సమస్యల పరిష్కారాలకు సీడబ్ల్యూసీని సంప్రదించాలని సూచించింది. ఈ మేరకు పోలవరం-బనకచర్ల ప్రతిపాదనను కేంద్రం ఏపీకి తిప్పి పంపింది.

ఉదయం న్యూస్

# పార్టీ అధ్యక్ష పదవి ఎంపికవేళ

హైదరాబాద్: పార్టీపై గతకొంతకాలంగా బహిరంగ విమర్శలు చేస్తూ..పార్టీ విధానాలను తప్పుపడుతూ వచ్చిన ఎమ్మెల్యే రాజాసింగ్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ల పక్రియ జరుగుతున్న వేళ ఆ పార్టీలో ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది. బీజేపీకి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా చేశారు. రాజీనామా లేఖను రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి సోమవారం హైదరాబాద్‌లో అందజేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో వద్ద విలేకర్లతో ఎమ్మెల్యే రాజా సింగ్ మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు వెళ్లితే.. తనను అడ్డుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే రాజా సింగ్ వివరించారు. కిషన్ రెడ్డికి లిఖిత పూర్వకంగానే లేఖ రాసినట్లు తెలిపారు. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు కిషన్ రెడ్డికి చెప్పి.. లేఖ రాశానన్నారు. ఎమ్మెల్యేగా డిస్ క్వాలీఫై చేసేలా అసెంబ్లీ స్పీకర్‌కు లేఖ పంపమని ఆయనతో పేర్కొన్నట్లు చెప్పారు. 2014 నుంచి ఎన్నో ఇబ్బందులు పడ్డానన్నారు. తాను టెర్రరిస్టుల హిట్ లిస్ట్‌లో ఉన్నానని గుర్తు చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాకూడదని పార్టీలోని కొందరు పెద్ద నాయకులు కోరుకుంటున్నారని వివరించారు. అందుకు ఇక తాను బీజేపీలో కొనసాగలేనని ఆయన స్పష్టం చేశారు. తనకు మద్దతు ఇస్తే.. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామంటూ తన అనుచరులను కొందరు బెదిరించారని ఆరోపించారు. బీజేపీ అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు తాను ముహూర్తం సైతం చూసుకున్నానని తెలిపారు. ఈ క్రమంలో రాజీనామా చేస్తూ..మీకో దండం..



మీ పార్టీకో దండమని బీజేపీ అగ్రనాయకత్వాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రాజా సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరో వైపు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు పేరును పార్టీ అగ్రనాయకత్వం ఖరారు చేసింది. ఇప్పటికే ఆయన నామినేషన్ దాఖలు చేశారు. రామచందర్ రావు పేరును మంగళవారం ప్రకటించే అవకాశముంది. అదీకాక కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం తెలంగాణలో పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడిగా రామచందర్ రావు పేరును ఎంపిక చేసినట్లు రాష్ట్ర నేతలకు ఈ సందర్భంగా అమిత్ షా సూచించినట్లు తెలుస్తోంది. ఆయన పేరును అధికారికంగా పార్టీ ఎన్నికల కమిటీ మంగళవారం ప్రకటించనుంది. ఇక మరో నామినేషన్ దాఖలైతే ఎన్నికలు అనివార్యమయ్యే పరిస్థితి ఏర్పడేది. కానీ నామినేషన్ దాఖలు చేసేందుకు తన అనుచర గణంలో పార్టీ కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యే రాజాసింగ్‌ను లోపలికి అనుమతి ఇవ్వలేదు. దీంతో బీజేపీకి రాజాసింగ్ గుడ్ బై చెప్పారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి తనను నామినేషన్ వెయ్యనివ్వలేదని ఆరోపించారు. బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయడానికి వస్తే.. తన మద్దతుదారులను కొందరు బెదిరించారని, జాతీయ కౌన్సిల్ సభ్యులు మద్దతు ఇవ్వకుండా బెదిరించారనర్నారు. పార్టీలో ఉంటారా? సస్పెండ్ చేయాలా? అని హెచ్చరించారని తెలిపారు. నామినేషన్ పత్రాలపై సంతకాలు చేయనివ్వలేదన్నారు. నా నామినేషన్ పత్రంపై సంతకం చేసేందుకు పది మంది సిద్ధంగా ఉన్నారని.. కానీ, మద్దతుదారులను నామినేషన్‌పత్రంపై సంతకాలు చేయనివ్వలేదని విమర్శించారు. నా విషయంలో లక్షలాది మంది కార్యకర్తలు బాధపడుతున్నారన్నారు. రామచందర్‌రావుకు అధ్యక్ష పదవి ఇవ్వడంపై కార్యకర్తల్లో అసంతృప్తి ఉందన్నారు. 2014 నుంచి అనేక

ఇబ్బందులను ఎదుర్కొంటున్నానన్నారు. బీజేపీ అధ్యక్ష పదవి ఎవరికి ఇవ్వాలో ముందే డిసైడ్ చేశారని, అన్నారు. ఆ పార్టీకి రాజీనామా చేసిన హిందుత్వం కోసం పోరాడుతూనే ఉంటానన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాకుండా ఉండేందుకు బీజేపీ నాయకులు అడ్డుపడుతున్నారని ఆరోపించారు.ఇంకోవైపు ఎమ్మెల్యే రాజాసింగ్‌తో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సమావేశమయ్యారు.పార్టీకి రాజీనామా చేయడంపై మరోసారి ఆలోచించాలంటూ రాజాసింగ్‌కు బండి సంజయ్ సూచించారు. అయితే పార్టీకి రాజీనామా నిర్ణయం జరిగిపోయిందంటూ స్పష్టం చేశారు. దీనిపై పునరాలోచన లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు కుండ బద్దలు కొట్టారు.

# అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ గురించి కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నక్సల్స్‌ను ప్రోత్సహిస్తుందని కేంద్ర మంత్రి చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. ఆపరేషన్ కగార్ విషయంలో నక్సల్స్‌తో చర్చలు జరపాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. దేశంపై దాడి చేసిన టెర్రరిస్టుల విషయంలో బీజేపీ ఎలాంటి ధోరణి వ్యవహరించిందో అంతా చూశారన్నారు. 'ట్రంప్ ఆదేశిస్తే.. టెర్రరిస్టుల విషయంలో వెనకడుగు వేసిన మీరా మమ్మల్ని విమర్శలు చేసిది' అంటూ ÷ర్ అయ్యారు.

శాంతి భద్రతలు, దేశ రక్షణ విషయంలో కాంగ్రెస్ రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేసి ట్రంప్ చెప్తే మధ్యలో ఆపేశారని దుయ్యబట్టారు. దేశ పౌరులు లెఫ్ట్ ఉద్యమంలో ఉంటే వారితో సీజ్ ÷ర్ చేసి వారితో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. కేంద్రంలో ఫాసిస్ట్ మోడీ పాలనకు వ్యతిరేకంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. జూలై 4నఎల్బీస్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సభలో ఖర్గే పాల్గొంటారని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు



నుంచి మండల, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాలు రాష్ట్ర స్థాయి నేతల వరకు 25 వేల మంది ఈ సభలో పాల్గొంటారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. ఎల్బీ స్టేడియంలో జులై 4న ఏర్పాటు చేయనున్న సభ ఏర్పాట్లను సోమవారంకాంగ్రెస్ నేతలు పరిశీలించారు. జూలై 4న ఎల్బీస్టేడియంలో నిర్వహించనున్న గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనం సభకు ఏఐసీసీ చీఫ్ ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఈ సందర్భంగా సభ ఏర్పాట్లను పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిట శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పరిశీలించారు.



# క్వాంటమ్ కంప్యూటింగ్‌ను అందిపుచ్చుకోవాలి

గుర్తుచేశారు. ప్రభుత్వ సర్వీసులు అన్నిసేవలను ఆగస్టు 15వ తేదీ నాటికి వాట్సాప్ చాట్ బోట్ ద్వారానే నిర్వహిస్తాయని స్పష్టం చేశారు. జనవరి ఒకటోవ తేదీ నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ అమరావతి నుంచి ప్రారంభమవుతుందని ప్రకటించారు. దీనికోసం ఎకో సిస్టంతో పాటు యూజ్ కేస్‌లు కూడా రావాలని సూచించారు. టాప్ ఏఐ యూసేజ్‌లో చైనా, యూఎస్, ఇండియా మాత్రమే ముందు ఉన్నాయని వివరించారు. టీసీఎస్ మనతో ముందునుంచి ట్రావెల్ చేస్తోందని.. ఇప్పుడు డేటాలింక్‌పై పనిచేస్తుందని చంద్రబాబు వెల్లడించారు. 'నిజానికి క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ప్రమోట్ చేయాలనుకున్నాం. దీనిపై ముఖ్యమైన వ్యక్తులను ఆహ్వానించాలనుకున్నాం. ఆ సమయంలోనే భారత ప్రభుత్వం క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్‌ను అనౌన్స్ చేసింది. వెంటనే కామకోటి మా వద్దకు వచ్చి ఈ విషయం చెప్పారు. వెంటనే నేను కేంద్ర ప్రభుత్వాన్ని అడిగా... వారు ఓకే చెప్పారు. ఎలా ముందుకు వెళ్లాలని కూడా అడిగాం. ఈ రంగంలో మరింతమంది ముందుకు రావాలని ఎకో సిస్టంను టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ ద్వారా చేయగలిగాం. ఐటీపై ఆలోచన చేస్తే చాలదు... దానికి ఎకోసిస్టం క్రియేట్ చేయాలి. ఐటీని నేను 1983-84లోనే అప్లైడ్ చేశాను. లోకేష్ పుట్టిన సమయం అది. దానిలో భాగంగా నేను అమెరికా వెళ్లాను.... మైక్రోసాఫ్ట్‌తో పాటు అన్ని నగరాలు తిరిగి ప్రయత్నం చేశాను. బ్రిటిష్ వాళ్లు మన కోహినూరు డైమెండ్‌ను తీసుకుపోయినా.. ఇక్కడ ఇంగ్లీష్ వదిలి వెళ్లారు. నేను అమెరికా నుంచి తిరిగి రాగానే అనేక ఇంజనీరింగ్ కాలేజ్‌లు ప్రారంభించి ఐటీ ఎడ్యూకేషన్‌ను పెంచాను. ఇప్పడు హైదరాబాద్ ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా మారింది. మేము గర్వంగా చెబుతున్నాం మేము మీదేశానికి సేవ చేస్తున్నాం అంటూ

అమెరికన్ కాన్సులెట్ జనరల్‌తో చెప్పారు. గతంలో ఎక్కువ ఫోన్ బిల్లు వస్తుందని నేను లోకేష్‌కు అమెరికా కూడా ఫోన్ చేయలేకపోయాను. దీంతో ఇతర దేశాల్లో పరిణామాలు చూశాను... సెల్‌ఫోన్ తేవాలని చెప్పాను. అయితే అప్పట్లో పేదరికం గురించి మాట్లాడేవారు...సెల్‌ఫోన్ ఎలా అన్నారు. ఇప్పుడు భర్త లేకుండా భార్య, భార్య లేకుండా భర్త జీవించగలుగుతున్నారు. అయితే వీరిద్దరూ సెల్ లేకుండా ఉండలేకపోతున్నారు' అంటూ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇప్పుడు తెలంగాణా రాష్ట్ర ఆదాయంలో 75 శాతం రెవెన్యూ హైదరాబాద్ నుంచే వస్తోంది.. ఐటీ సెక్టార్ తో పాటు వేర్వేరు రంగాల్లో తెలుగు వారే కీలకంగా ఉన్నారని తెలిపారు. కేవలం ఈ 25 ఏళ్లలోనే ఈ మార్పులన్నీ వచ్చాయి.. అమెరికాలో సిలికాన్ వ్యాలీ ఉంటే అమరావతిలో క్వాంటం వ్యాలీ ఉండాలన్న లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మానవాళి జీవితంలో సాంకేతిక పరిజ్ఞానం మిళితం అయిపోయింది.. ఆర్థిక సంస్కరణలు,





సాంకేతిక సంస్కరణలు భారత ముఖ చిత్రాన్ని మార్చేశాయి.. అందులో నేను కూడా కీలక భాగస్వామిని కావటం నా అదృష్టం.. గతంలో లైటెనింగ్ కాల్ చేయాలన్నా 7 రోజులు పట్టేది.. అలాంటి సవాళ్లన్నీ దాటుకుని ఆధునిక సాంకేతిక యుగంలోకి అడుగుపెట్టాం.. ఇప్పుడు మొబైల్ ఫోన్ మన జీవితాల్లో ముఖ్యమైన భాగస్వామిగా మారిందన్నారు.యంగ్ ఇండియా మన దేశానికి ఉన్న అతిపెద్ద అడ్వాంటేజ్.. క్వాంటం వ్యాలీ డీప్ టెక్నాలజీ ఇప్పుడు సరికొత్త విప్లవం.. డీప్ టెక్నాలజీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో ఏపీకి కొన్ని సానుకూలతలు ఉన్నాయి. ఏపీలో స్పేస్ సిటీ, స్పేస్ టెక్నాలజీ, డిఫెన్స్, ఏరో స్పేస్ టెక్నాలజీలో చాలా అవకాశాలు ఉన్నాయి.. ఎలక్ట్రానిక్స్ రంగంలోనూ పుష్కలంగా ఉన్నాయి. డ్రోన్లు యుద్ధాలకు, పౌర సేవల కోసం ఉపయోగపడుతున్నాయి.. ప్రస్తుతం ఏపీలో ప్రభుత్వ సేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నాం.. ఆగస్టు 15 నుంచి వంద శాతం పౌరసేవలు వాట్సప్ ద్వారానే అందిస్తామని తెలిపారు.2026 జనవరి 1 నుంచి అమరావతి క్వాంటం వ్యాలీ పార్క్ పనిచేయటం ప్రారంభం అవుతుంది.. ఒక ఎకోసిస్టం కూడా ఏర్పాటు అవుతుంది. వంద యూజ్ కేసెస్ కూడా పరీక్షిస్తాం.. ఇతర దేశాలతో పోలిస్తే ఏఐ వినియోగం భారత్ లోనే ఎక్కువ ఉంటుంది.. డేటా లేక్ పై ఏపీ ప్రస్తుతం పనిచేస్తోంది. జియో ట్యాగింగ్, సర్వీస్ డెలివరీ, ఆన్ లైన్ ÷ల్స్, క్లౌడ్ డేటా ద్వారా పాలన జరుగుతోంది.. రియల్ టైమ్ డేటా కూడా అందుబాటులోకి వచ్చింది. సీసీ కెమెరాలు, సెన్సార్లు, వేరబుల్స్ ద్వారా సమాచారం వస్తోంది. వీటిని విశ్లేషించాలంటే క్వాంటం కంప్యూటింగ్ అవసరం.. 42 పారామీటర్ల సమాచారాన్ని కూడా సేకరించి విశ్లేషించే అవకాశం ఉటుంది. సాయిల్ మాయిశ్చర్ లాంటి అంశాలను క్వాంటం కంప్యూటింగ్ తో అనుసంధానిస్తే అద్భుతాలు చేయొచ్చు.. ఈ రంగాల్లో స్టార్టప్ లు కూడా వస్తే విస్తృతమైన అవకాశాలు ఉంటాయి.. ఫార్మా రంగంలోనూ విశేషమైన పరిశోధనలు సాగించవచ్చు.. భారత్- యూఎస్ అతిపెద్ద ప్రజా స్వామ్యాలు సుదీర్ఘకాలం పాటు కలసి పనిచేస్తాయి.. సాఫ్ట్‌వేర్ లో భారత్ బలంగా ఉన్నా ఉత్పత్తుల విషయంలో చాలా బలహీనంగా ఉన్నాం.. ఓ మిషన్ తీసుకువచ్చి అమరావతికి క్వాంటం కంప్యూటర్ వచ్చేసింది అనుకోవటం లేదు.. ఈ రంగంలో ఓ ఎకో సిస్టంను తీర్చిదిద్దుదాం.. యుద్ధానికి మనుషుల్ని పంపించటం పాత విషయం అయిపోయిందన్నారు. ఇప్పుడు అంతా సాంకేతిక యుద్ధమే.. ఐక్య రాజ్య సమితి క్వాంటం కంప్యూటింగ్ సంవత్సరంగా ప్రకటించింది.. క్వాంటం శాటిలైట్ అందుబాటు లోకి వస్తే మనకు ఎంతో లబ్ది చేకూరుతుంది.. సాధారణ పౌరుడి వరకూ కంప్యూటర్ సాంకేతికతను తీసుకెళ్లేలా గతంలో ప్రయత్నాలు చేశాం.. అందుకే చాలా మంది ఐటీ నిపుణులు ఇక్కడి నుంచి తయారయ్యారు.. గతంలో ఐటీ మంత్రులు కేవలం గ్రాడ్యుయేట్లు మాత్రమే ఉండేవారు.. ఇప్పుడు ఐటీ మంత్రిగా కార్నెగీ

మెలన్ యూనివర్సిటీలో చదివిన లోకేష్ ఉన్నారు.. ఆయనకు ఓ విజన్ ఇస్తున్నా క్వాంటం వ్యాలీ ద్వారా వాటిని సాధించాలి.. ఈ మూమెంటంలో అంతా భాగస్వాములు కావాలని అన్ని బహుళజాతి సంస్థలకూ పిలుపును ఇస్తున్నానన్నారు. ఇప్పుడే పెట్టుబడులతో ముందుకు రావాలని కోరుతున్నాను.. భారత్ లో ఉత్పత్తిని తయారు చేసి ఇక్కడి మార్కెట్ నే వాడుకోండి.. ఇన్నోవేషన్ కు ఆకాశమే హద్దు.. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్.. అమరావతితో పాటు ఐదు ప్రాంతాల్లో ఈ తరహా హబ్ లను ఏర్పాటు చేశాం.. వాటిని వినియోగించుకోవాలని పరిశ్రమలను, స్టార్టప్ లను కోరుతున్నా.. వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్ ప్రెన్యూర్ ను తయారు చేయాలని లక్ష్యం ఇచ్చాం.. క్వాంటం కంప్యూటింగ్ సాంకేతికతను మరో స్థాయికి చేరుస్తుంది.. నేను నిత్యవిద్యార్థిని.. భవిష్యత్ సాంకేతికతను పాలనలో ఎలా సమ్మిళితం చేయాలన్నదే నా లక్ష్యం.. కేంద్ర సహకారంతో అన్ని లక్ష్యాలనూ సాధిస్తామని తెలిపారు. అమరావతికి అనేక ఐటీ సంస్థలు వస్తున్నాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. విజయవాడలో క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీపై నిర్వహించిన నేషనల్ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. అధునాతన సాంకేతిక కేంద్రంగా అమరావతిని మారుస్తామన్నారు. క్వాంటమ్ టెక్నాలజీపై మరింత దృష్టి పెడుతున్నామని చెప్పారు. అమరావతికి రావాలని స్టార్టప్ సంస్థలను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. చంద్రబాబు విజనరీ లీడర్‌షిప్ గురించి అందరికీ తెలుసని.. ఆయన ఎప్పుడూ సాంకేతికతకు పెద్దపీట వేస్తారని పేర్కొన్నారు. వర్క్‌షాప్‌నకు వచ్చిన ఐటీ, ఎంఎన్‌సీ కంపెనీల ప్రతినిధులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

# పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

సంగారెడ్డి: సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు సమీపంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో ఉన్న సీగాచి కెమికల్స్ పరిశ్రమలో సోమవారం ఉదయం ఘోర ప్రమాదం సంభవించింది. రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో భారీ పేలుడు సంభవించడంతో పరిశ్రమ తునాతునకలైపోయింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 10 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఉదయం 9 గంటల సమయంలో సీగాచి కెమికల్స్‌లో పని సాగుతున్న సమయంలో రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. పేలుడు ధాటికి కంపెనీ షెడ్డు పూర్తిగా కూలిపోయింది. మంటలు తక్కువ సమయంలోనే పరిశ్రమ మొత్తం వ్యాపించడంతో కార్మికులు బయటకు పరుగులు పెట్టారు. అయినప్పటికీ, పలువురు కార్మికులు మంటల్లో చిక్కుకుపోయారు. ఈ ప్రమాదంలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఐదుగురు కార్మికులు మంటల్లో సజీవదహనమయ్యారు. మిగతా మృతుల మరణానికి తీవ్ర గాయాలు కారణమయ్యాయని తెలుస్తోంది. శిథిలాల కింద ఇంకా 15 మంది కార్మికులు చిక్కుకుపోయి ఉండొచ్చని అనుమానించడంవల్ల మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. గాయపడ్డ 38 మందిలో 20 మందిని చందానగర్ ప్రభుత్వాస్పత్రికి, మరో 18 మందిని ఇస్నాపూర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే 8 ఫైరింజన్లు ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తేవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాయి. శిథిలాల తొలగింపునకు భారీ క్రేన్‌లు, హైడ్రా మిషన్‌లను రంగంలోకి దించారు. అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ పూర్తిగా కూలిపోవడంతో సహాయక బృందాలు శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు ప్రాణాపాయంగా శ్రమిస్తున్నారు. ఇప్పటి వరకు ఆ భవనం నుంచి కేవలం ఆరుగురినే బయటకు తీయగలిగారు. కెమికల్ ఫ్యాక్టరీలో మంటలతో పాటు భారీగా విషవాయువులు విడుదలవడంతో పరిసర ప్రాంతాల్లో ఘాటైన వాసనలు వ్యాపించాయి. స్థానికులు ఉక్కిరిబిక్కిరవుతూ తమ ఇళ్లలోకి చెదురుమదురుగా చేరుకున్నారు. అప్రమత్తమైన అధికారులు సంఘటనా స్థలానికి ఎవరూ రావొద్దని హెచ్చరించారు. ఈ పేలుడు ఘటన రాష్ట్రాన్ని దిగ్భ్రాం÷-రతికి గురిచేసింది. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అన్నదానిపై విచారణ కొనసాగుతోంది. శిథిలాల తొలగింపు తర్వాత అసలు ప్రమాద స్థాయి ఎంత పెద్దదో అర్థం కానుంది. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. పరిశ్రమ లోపల మరికొందరు చిక్కుకున్నట్లు సమాచారం. కార్మికుల్లో పలువురు ఫోన్లు పనిచేయకపోవడంతో వారి కుటుంబసభ్యుల్లో ఆందోళన నెలకొంది. చికిత్స పొందుతున్న వారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పరిశీలించారు. సహాయక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశ్రమ నుంచి ఘాటైన వాసనలు వెలువడుతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రియాక్టర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగి పరిశ్రమలో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ ప్రమాదంతో స్థానికులు, కార్మికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వారిని అక్కడి నుంచి దూరంగా పంపించివేసారు. పోలీసులకు సమాచారం తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులతో పాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సంఘటన స్థలానికి పఠాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మల్టీజోన్ టు ఐజీ సత్యనారాయణ, ఎస్పీ పరితోష్ పంకజ్ చేరుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# జగన్ తన పాలనలో పలు విప్లవాత్మక సంస్కరణలు

అమరావతి,: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేయడం మన ప్రధాన కర్తవ్యం అని పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. పార్టీకి నిజమైన బలం కార్యకర్తలేనని.. మన నాయకుడు వైఎస్ జగన్ శక్తి కూడా కార్యకర్తలేనని.. పార్టీ తన ప్రస్థానంలో అనేక రికార్డులు సృష్టించిందని అన్నారు. వైఎస్ జగన్ తన పాలనలో పలు విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారు. పాలనలో డెలివరీ మెకానిజం డెవలప్ చేయడంతో పాటు, విద్య, వైద్యం వంటి కోర్ సెక్టార్స్‌ను ప్రతి గడపకు తీసుకెళ్ళారు. రాష్ట్రాన్ని అభ్యుదయ పథంలో నడిపించేందుకు, ఏమేం చేయాలో ఆలోచించి, వాటిని అమలు చేశారు. సంక్షేమానికి నిజమైన అర్థం చెప్పిన పాలన మనది. అదే కూటమి ప్రభుత్వంపై ఏడాది పాలనతోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోందని సజ్జల పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర స్థాయి సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైఎస్సార్‌సీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్ బాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ మైనారిటీ విభాగం ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ విభాగాల అధ్యక్షులతో పాటు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ మైనారిటీ

విభాగం చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ..

మరో వైపు జగన్ ప్రజాదరణ నానాటికి మరింత పెరుగుతోంది. ఆయన ఎక్కడికి వెళ్లినా, స్వచ్ఛందంగా వేలాది మంది తరలి వస్తున్నారు. అందుకే ఆయన పర్యటనలు అడ్డుకోవాలని కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. ఇటీవల పలు ఆంక్షలతో జగన్ పల్నాడు జిల్లా పర్యటన అడ్డుకోవాలని చూస్తే, సాధ్యం కాలేదు. ఇప్పుడు నెల్లూరు జిల్లా పర్యటన అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. కేసులు పెట్టి ఎలాగైనా కట్టడి చేయాలని చూస్తున్నారు. పోలీసులను అడ్డు పెట్టుకుని రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. ప్రశ్నించే గొంతులు నొక్కుతోంది. ఎక్కడికక్కడ అణిచివేసే ధోరణితో పని చేస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే రాష్ట్రంలో అప్రకటిత ఎమ్జ్గ÷న్సీ కొనసాగుతోంది. ప్రశ్నిస్తే కేసులు పెట్టి జైలుకు పంపే తప్పుడు సంప్రదాయానికి ఈ ప్రభుత్వం నాంది పలుకుతోంది. అయితే ఆ కేసులు ఎదుర్కొనే సత్తా మన నాయకుడికి ఉంది. రాష్ట్రంలో అవినీతి విచ్చలవిడిగా జరుగుతోంది. ఒక్క పథకం కూడా అమలు చేయకున్నా, లక్షల కోట్ల అప్పు చేస్తున్నారు.

న్నికలు ఎప్పుడొచ్చినా, మనం ధీటుగా ఎదుర్కోగలం. మనం సంస్థాగతంగా ఇంకా బలపడాలి. పార్టీ నెట్‌వర్క్ అనేది కేంద్ర కార్యాలయం నుంచి గ్రామస్థాయి వరకు వెళ్ళాలి. పార్టీలో అన్ని కమిటీల నియామకం పూర్తయితే 18 లక్షల మంది క్రియాశీలక సభ్యులవుతారు. అప్పుడు చంద్రబాబు చేస్తున్న దుర్మార్గాలు, రాష్ట్రానికి చేస్తున్న నష్టాలను ఇంకా గట్టిగా ప్రచారం చేయగలం. అలాగే మన పార్టీపై అదే పనిగా చేస్తున్న తప్పుడు ప్రచారాలను ధీటుగా ఎదుర్కోగలగుతాం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు జరిగింది. ముఖ్యంగా మైనారిటీల సంక్షేమం గతంలో ఏనాడూ లేని విధంగా గత ప్రభుత్వంలో కొనసాగింది. మన పార్టీ ఎప్పుడూ మైనారిటీల పక్షాన నిలబడింది. ఇక ముందు కూడా అలాగే ఉంటుంది. అందుకే ఎన్నికలు ఎప్పుడొచ్చినా మైనారిటీలంతా మన వెంటే ఉండేలా, మీరంతా కృషి చేయాలి.

# టిడిపి గ్రాఫ్ రోజురోజుకూ పడిపోతోంది

అమరావతి: టీడీపీ ఎమ్మెల్యేలు దోపిడీ కార్యక్రమాల్లో మునిగిపోయారని పొలిట్ బ్యూరో సమావేశానికి 56 మంది గైర్హాజరు అయ్యారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసి 15 మంది ఎమ్మెల్యేలు విదేశాల్లో విహరిస్తున్నారని మండిపడ్డారు. ఇసుక దోపిడీ చేస్తూ, మద్యం కమిషన్లు దండుకుంటూ వారంతా బిజీగా ఉన్నారు. అబద్ధాలను నిజం చేయటానికి ఎల్లోమీడియా ద్వారా విషం చిమ్ముతున్నారని అంటూ అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014-2019 మధ్య జనాన్ని మోసం చేసినందునే 2019 ఎన్నికలలో చంద్రబాబు ఓటమి పాలయ్యారు. రైతు రుణమాఫీ సహా ఎన్నో హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ నెరవేర్చలేదు. అందుకే జనం ఓడించారు. 2024లో గెలిచాక కూడా మళ్ళీ జనాన్ని మోసం చేస్తున్నారు. జగన్ ఖజానాని ఖాళీ చేశారనీ అందుకే సంక్షేమాలను అమలు చేయలేదని అబద్దాలు మొదలు పెట్టారు. పెద్ద పెద్ద కాంట్రాక్టులన్నీ లోకేష్ కమిషన్లు తీసుకుని టెండర్లు పిలుస్తున్నారు. రెండు లక్షల కోట్లు అప్పు చేసి అమరావతి నిర్మాణం చేయాలని చంద్రబాబు చూస్తున్నారు. ఈ ఒక్క ఏడాదే దుర్మార్గపు పాలన చేశారు. రానున్న రోజుల్లో ఇంకా పరమ దుర్మార్గపు పాలన చేస్తారు' అంటూ అంబటి రాంబాబు మండిపడ్డారు. 'గంజాయి ఎక్కడ పడితే అక్కడ దొరుకుతోంది. మహిళలపై దారుణాలు జరుగుతున్నాయి. కుప్పంలోనే ఒక మహిళను చెట్టుకు కట్టేసి కొడితే ఏం చేశారు?. డైలాగులు చెప్పినంత సీరియస్‌గా పరిపాలన చేయటం లేదు. లోకేష్ కు సిగ్గు ఉంటే టెన్త్ మూల్యాంకనం తప్పిదాలకు బాధ్యత వహించి రాజీనామా చేయాలి. లోకేష్‌కు అలాంటి సిగ్గు లేదు. చంద్రబాబు చేతిలో పాలన లేదు.. అంతా లోకేషే. ఇన్నేసి దుర్మార్గాలు చేస్తూ సుపరిపాలన అని ఎలా చెప్తారు?' అంటూ అంబటి రాంబాబు ప్రశ్నించారు. జగన్ అంటే చంద్రబాబుకు విపరీతమైన ఈర్ష్య, భయం. కూటమి ఎమ్మెల్యేల గ్రాఫ్ పడిపోతోందని ఎల్లో మీడియానే చెప్తోంది. ఎమ్మెల్యేలేమో చంద్రబాబు గ్రాఫే పడిపోయిందని చెప్తున్నారు. ఒక్క సంవత్సరంలోనే ఈ స్థాయిలో గ్రాఫ్ పడిపోవటం ఏ రాష్ట్రంలో కూడా జరగలేదు. వైఎస్సార్‌సీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టడానికే పోలీసు వ్యవస్థను వాడుకుంటున్నారు. ఎండీయూ వాహనాలు, వాలంటీర్లను తొలగించి సామాన్యులను కూడా వేధిస్తున్నారు. చంద్రబాబు మాటలను ఆయన పార్టీ వారే వినిపించుకోవటం లేదు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం


# ఫిర్యాదులపై పోలీసు అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలి జిల్లా ఎస్పీ.

ఉదయం న్యూస్ వనపర్తి.



సమస్యలు విన్న వెంటనే ఫోన్ ద్వారా అధికారులకు ఆదేశాలు జారి.సోమవారం ప్రజావాణిలో 14 ఫిర్యాదుల స్వీకరణలివనపర్తి జూన్ –30: ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి 14 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ కి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు.
దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 14 ఫిర్యాదుల్లో 8,భూతగాదాల ఫిర్యాదులు4,కుటుంబ తగదాల ఫిర్యాదులు 2, పరస్పర గొడవల కు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

# క్రీడాకారులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేసిన టిడిపి నాయకుడు శివప్రసాద్ రెడ్డి...

కొలిమిగుండ్ల, జూన్ 30, ( ఉదయం న్యూస్):



కొలిమిగుండ్ల మండలంలోని ఇటిక్యాల గ్రామంలో ఉన్న టిడిపి నాయకుడు బాలిరెడ్డి తనయుడు శివప్రసాద్ రెడ్డి తన స్వగృహంలో సోమవారం నాడు యువ క్రీడాకారులకు క్రికెట్ కిట్లను ఆయన పంపిణీ చేశారు. తొలివిడతగా మండలంలోని రాఘవ రాజు పల్లె గ్రామానికి చెందిన యువ క్రీడాకారులకు 15 క్రికెట్ కిట్లను పంపిణీ చేసినట్లు టిడిపి నాయకుడు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భూషిగారి చంద్రశేఖర ప్రసాద్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అన్యాయం చేసి వేడుక చూస్తున్న అధికారులు. అక్రమ డిప్యూటేషన్ ను ఎత్తివేయాలి.

ఉదయం న్యూస్ వనపర్తి.



ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ సిపిఎం నాయకులు బాల్ రెడ్డి మాట్లాడుతూ, అధికారులు నిబంధనలను తుంగలో తొక్కి వీపనగండ్ల ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఇంగ్లీష్ టీచర్ ను ఆర్థిక లావాదేవీలతో వనపర్తికి బదిలీ చేయడాన్ని అఖిలపక్ష ఐక్యవేదిక,సిపిఎం తరపున సంయుక్తంగా ఖండిస్తున్నామని వీపనగండ్లలో బాలికల మరియు బాలుర పాఠశాలల్లో కలిపి ఒక్కరే ఇంగ్లీష్ టీచర్ ఉన్నాడని , అతన్ని ఐదు మంది ఇంగ్లీష్ టీచర్లు ఉన్న వనపర్తి బాలుర పాఠశాలకు ఎలా పంపుతారని ప్రశ్నించారు. వెంటనే ఈ అక్రమ డిప్యూటేషన్ ను ఎత్తివేయకుంటే వనపర్తి లోని ప్రజా సంఘాలు, అఖిలపక్ష పార్టీలు విద్యార్థి సంఘాలు ఏకమై ఉద్యమం చేస్తుందని, అతను ఇప్పటికీ వనపర్తి లో 18 సంవత్సరాలు పనిచేశాడని, రాజకీయ పార్టీలతో అంట కాగుతూ రాజకీయాలు చేస్తూ విద్యార్థులకు అందుబాటులో ఉండడని ఎట్టి పరిస్థితుల్లో వనపర్తి కి అతను వద్దని వనపర్తి ప్రజలు ఘంటాపదంగా చెప్తున్నారు. కనుక మంత్రి జిల్లా కలెక్టర్ వనపర్తి ఎమ్మెల్యే , ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలంతా ముక్తకంఠంతో కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, సిపిఎం నాయకులు బాల్ రెడ్డి, దేవేందర్, టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్, టిఆర్ఎస్ నాయకులు బొడ్డుపల్లి సతీష్, సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య, ఐక్యవేదిక పట్టణ అధ్యక్షుడు రామస్వామి, కురుమూర్తి, రవి, ఇటుకూరి రంజిత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# సరిహద్దులు చూపించండి సారు...!

తుగ్గలి: ఉదయం న్యూస్:



తన పొలానికి సరిహద్దులు చూపించండి సారు అంటూ ఓ రైతు ప్రజాదర్బార్ లో తహసీల్దార్ కి వినతి పత్రం అందించిన ఘటన సోమవారం చోటుచేసుకుంది.మండల కేంద్రమైన తుగ్గలి గ్రామంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవి నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పగిడిరాయి కొత్తూరు గ్రామానికి చెందిన పాండురంగారెడ్డి తనకున్న సర్వేనెంబర్ 470/1 లో 6.59 ఎకరాల విస్తీర్ణం ఉందని,ఐతే సరిహద్దు రాళ్ళు లేవని తెలిపారు.చుట్టుపక్కల ఉన్న రైతులు సరిహద్దు రాళ్ళను తొలగించి ఆక్రమించుకున్నారేమోనని అనుమానం వ్యక్తం చేశారు.తనకున్న 6.59 ఎకరాల భూమికి సరిహద్దులు ఏర్పాటు చేసి,తమకు న్యాయం చేయాలని తహసీల్దార్ రవి కి ప్రజాదర్బార్ కార్యక్రమంలో విన్నవించుకున్నట్లు రైతు పాండురంగారెడ్డి తెలిపారు.గతంలో మూడు పర్యాయాలు ఈ విషయాలపై తహసీల్దార్ కు వినతిపత్రం అందించినా ఎవరూ స్పందిందం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# పదవి విరమణ పొందుతున్న ఎస్సైని ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ :రావుల గిరిధర్ ఐపీఎస్

ఉదయం న్యూస్ వనపర్తి



పదవీ విరమణ పొందిన పోలీసుఅధికారి సేవలకు అభినందన. సమాజాభివృద్ధిలో పాలు పంచుకుంటూ పోలీసుశాఖ ప్రతిష్ట పెంచాలని సూచనకుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్ష విశ్రాంత జీవితం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆనందంగా గడపాలి ఎస్పీపదవి విరమణ అనంతరం విశ్రాంతి జీవితం ప్రశాంతంగా కుటుంబ సభ్యులతో గడపాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ జిల్లా పోలీసు కార్యాలయంలో కానిస్టేబుల్ నుండి ఎస్సై వరకు 37 సంవత్సరాల పాటు విధులు నిర్వర్తించి పదవి విరమణ పొందుతున్న ఎస్సై, ఎం, వెంకటేష్ గౌడ్ దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి వారి సేవలను ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పదవీ విరమణ సమయంలో ప్రతి ఉద్యోగికి సంతోషం, బాధ రెండూ ఉంటాయన్నారు. పదవీ విరమణ తర్వాత ఒక కొత్త జీవితం మొదలవుతుందని, ప్రతి ఒక్కరూ ఏదో ఒక వ్యాపకం పెట్టుకోవడం ద్వారా నచ్చిన రంగంలో ముందుకు సాగాలని సూచించారు. పదవీ విరమణ తర్వాత ఖాళీగా ఉంటే నిరుత్సాహం ఏర్పడుతుందని అలా కాకుండా సంతోషంగా కుటుంబంతో గడపాలని చెప్పారు. పదవీ విరమణ తర్వాత వచ్చే మొత్తాలను ప్రయోగాలు చేయకుండా ప్రణాళికాయుతంగా వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ విరమణ తప్పదని అయితే అదే సమయంలో ఉద్యోగం చేస్తూనే తమ కుటుంబాలను సంతోషంగా ఉండేలా చేసుకున్న పోలీసు అధికారులు ఉద్యోగ విరమణ తర్వాత మరింత చురుకుగా జీవన విధానాన్ని మలచుకోవాలన్నారు. ఏ రంగంలోనైనా కష్టపడి పని చేసినప్పుడే అందుకు తగిన గుర్తింపుతో పాటు ఉన్నత స్థానాలకు చేరుకోగలమన్నారు. పోలీస్ ఉద్యోగం ద్వారా ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం గర్వకారణమన్నారు. న్యాయం కోసం ఎదురు చూసే బాధితులకు అండగా నిలిచే అవకాశం పోలీసు ఉద్యోగం ద్వారా లభిస్తుందని, పోలీస్ ఉద్యోగం ఎంతో ఉన్నతమైనదని చెప్పారు.
పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన జీపీఫ్ , ఇన్స్యూరెన్స్, భద్రత సాంక్షన్ బిల్స్ అందజేశారు. రావాల్సిన బెనిఫిట్స్ ను త్వరగా అందేలా చూడాలని సెక్షన్ అధికారులను ఆదేశించారు.ఈ పదవీ విరమణ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి ఇన్చార్జి అదనపు ఎస్పీ, ఉమామహేశ్వరరావు, రిజర్ ఇన్స్పెక్టర్, అప్పల నాయుడు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, రామేశ్వర్ రెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జీవో నెంబర్ 30కు అర్హులైనప్పటికీ అమలు చేయటానికి అభ్యంతరం ఏంటి...?

## మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ డిమాండ్

నరసరావుపేట, ఉదయం న్యూస్, జూన్ 30



: బాపనయ్య నగర్ లో సుమారు 30 సంవత్సరాల పైబడి సెంటు భూములు నిరుపేదలు ప్రభుత్వానికి సంబంధించిన భూమిలో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటూ ఎన్నో సంవత్సరాలుగా పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు చుట్టూ తిరుగుతూ ఉన్నారని ఈరోజు జిల్లా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ మరియు నివాసితులతో కలిసి అర్జీ ఇవ్వటం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపనయ్య నగర్ గుడిసె వాసులపై ఏమాత్రం దయ చూపటం లేదని నేటి కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ భూములలో నివాసం ఉంటున్న వారికి హక్కులు కల్పించాలని జీవో నెంబర్ 30 విడుదల చేస్తే అన్నిచోట్ల వాటిపైన ప్రభుత్వ అధికారులు కసరత్తు చేస్తుంటే జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో మాత్రం మున్సిపాలిటీకి చెందిన భూమి అయినప్పటికీ పేదలు నివాసం ఉంటున్న సమయంలోనే మరొకరికి పట్టాలు ఇచ్చామని కావాలని ఉద్దేశపూర్వకంగా నివాసితులకు అన్యాయం చేసే కుట్ర నడుస్తుందని అదే మున్సిపాలిటీ భూమిలో ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించి చుట్టూ ఆరడుగుల గోడతో ప్రహరీ కట్టి గేట్లు పెడితే స్పందించని అధికారులు కేవలం పేదల దీపం పెట్టుకొని నివాసం ఉంటున్న ఇళ్లకు ప్రభుత్వ జీవో ని అమలు చేయమంటే తాత్సారం చేస్తున్నారని ప్రభుత్వం
మరియు అధికారులు అక్కడ నివసించే పేద ప్రజల భవిష్యత్తు, జీవనోపాధిని దృష్టిలో పెట్టుకొని అర్హులైన లబ్ధిదారులకు విచారించి నివాసం ఉండే వారికి పట్టాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు అర్జీ ఇచ్చిన వారిలో తోట వెంకటేశ్వర్లు,చావా నాగేశ్వరావు చావా వెంకటేశ్వర్లు షేక్ మాబులా, సంద్రా వెంకటరత్నం, లక్ష్మి, నాగరాజు షేక్ సలాం,కోటేశ్వరరావు,పాటి రమేష్, షేక్ జాన్ బీ, పిచ్చమ్మ తదితరులు ఉన్నారు.

# ప్రతీ ఒక్క ప్రజావాణి దరఖాస్తును పరిష్కరించి శనివారం లోగా ఆన్లైన్లో పొందుపరచాలని

## జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు



సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఐడిఓసి లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, అబ్దుల్ హైమద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వివిధ సమస్యలపై ఆర్జీలను స్వీకరించారు. ఉదయం 9:30 గంటల నుండి 10:30 గంటల వరకు జిల్లా అధికారులతో ఇప్పటివరకు ప్రజవాణి కార్యక్రమాల ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారం మరియు పెండింగ్ వివరాలు శాఖల వారీగా రివ్యూ చేసి జిల్లాలోని ప్రజలకు ప్రజావాణి కార్యక్రమం పై సదభిప్రాయం కలిగేలా అధికారులు వారి వారి శాఖలకు వచ్చిన ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేసి ఆయా వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని అన్నారు. ఒకవేళ ఆయా సమస్యలు మీ పరిధిలో లేనట్లయితే ఆ వివరాలను కూడా అర్జీదారుకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. సమీక్షా కు హాజరు కానీ జిల్లా అధికారుల నుండి సంజాయితీ కోరాలని కలెక్టరేట్ ఏవో ను ఆదేశించారు.
ఈరోజు ప్రజావాణి కార్యక్రమానికి 189 దరఖాస్తులు వచ్చాయి.

# పిడుగురాళ్లలో మండల సమైక్య సమావేశం



పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జూన్ 30 :

పిడుగురాళ్ల మండలం ఎమ్మెస్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో సోమవారం ఏపీఎం, వివో ఏ ల సమీక్ష సమావేశము జరిగినది. ఈ సమావేశంలో ఏసీఎల్పీ, ఉమెన్ లీడ్, ఎఫ్ ఆర్ ఎస్, జియో ఫెన్సింగ్, వివో ఏ మీటింగ్ లు, ఆడిట్ లు ఆన్లైన్ ఫ్రీజింగ్, ఎస్ ఎన్ రికవరి, ఎన్ పి ఏ గురించి చర్చించారు. ఈ సమీక్షలో ఎల్ సి కొండలు, ఎస్ ఎన్ మేనేజర్ చారి, సీసీ లు మరియు అకౌంటెంట్, వివో ఏ లు హాజరు అయినారు.

# శ్రీశైలం లడ్డూ ప్రసాదంలో బొద్దింక వచ్చిందన్న ఆరోపణల వెనుక కుట్ర బట్టబయలు

అమరావతి

దేవస్థానం సీసీ టీవీ ఫుటేజీ పరిశీలనతో వెలుగులోకి వచ్చిన కుట్ర కోణం.శ్రీశైలం దేవస్థానంపై దుష్ప్రచారం చేసేలా కుట్రకు పాల్పడ్డారని ప్రభుత్వానికి ఈవో నివేదిక.లడ్డూ ప్రసాదం విషయంలో కుట్రకు పాల్పడ్డ అంశంపై ప్రభుత్వం సీరియస్.వెంటనే కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు.సున్నితమైన అంశాల్లో రెచ్చగొట్టే విధంగా కుట్రలకు పాల్పడిన వారిని వెంటనే అదుపులోకి తీసుకోవాల్సిందిగా స్పష్టం చేసిన ప్రభుత్వం.కుట్రలకు పాల్పడిన వారినే కాకుండా.. వారి వెనుక ఎవరున్నారనే అంశం పైనా ఆరా తీయాలని స్పష్టం చేసిన ప్రభుత్వ పెద్దలులడ్డూ ప్రసాదంలో బొద్దికంటూ కుట్రపూరితంగా గొడవకు దిగిన కావలికి చెందిన శరస్ చంద్రఈ కుట్రపై శ్రీశైలం పోలీసులకు ఫిర్యాదు చేసిన ఈవోశ్రీశైలం ఈవో నివేదిక:లడ్డూ ప్రసాదంలో బొద్దింక లేదు...కావాలని ఓ మిడతను చొప్పించారు.సీసీటీవీ ఫుటేజ్ పరిశీలన ద్వారా లడ్డూ ప్రసాదంలో బొద్దింక అంశం వెనుక కుట్ర ఉందని తేలింది.లడ్డూలు కొనుగోలు చేసి అందులో మిడతను పెట్టినట్టు ఆధారాలు లభ్యం.మిడతను కలిపిన లడ్డూ ప్రసాదాన్ని చూపుతూ బొద్దింక వచ్చిందంటూ గొడవపెట్టుకున్నట్టు గుర్తించాం.ఫిర్యాదు చేసిన వ్యక్తి గొడవ పడుతుంటే అతనితో పాటు ఉన్న వేరే వ్యక్తులు సెల్ ఫోన్లల్లో రికార్డు చేశారు.సెల్ ఫోన్లను ముందుగానే అందుబాటులో ఉంచుకోవడం.. ముందుగా ప్రసాదం కొనుగోలు చేసిన దాంట్లో మిడతను చొప్పించినట్టుగా సీసీ టీవీ కెమెరాల పరిశీలనతో అర్థమైంది.

ఉదయం న్యూస్

# తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం



ఉదయం న్యూస్ వనపర్తి

ఈరోజు30/6/2025 సోమవారం రోజు ఉదయం 8 గంటలకు వనపర్తి పట్టణ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని రెండవ వార్డు మూడో వార్డులలో టిఆర్ఎస్ పార్టీ నేతలు పర్యటించారు

2వ వార్డు 3వ వార్డు ప్రజల దగ్గరకు వెళ్లి అడగగా చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించి నందుకే 420 హామీలతో మోసం చేసిందని,కెసిఆర్ముఖ్యమంత్రిగా, నిరంజన్ రెడ్డి ఎమ్ ఎల్ ఏ ఉన్నప్పుడే అన్ని పథకాలు చేశారని మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి మంచినీళ్లు
కేసీఆర్ కిట్టు డబల్ బెడ్ రూమ్ లు వీధుల్లో సిసి రోడ్లు నాయి బ్రాహ్మణుల షాపులకు లాండ్రీ షాపులకు ఉచిత కరెంటు రైతులకు 24 గంటలు ఉచిత నాణ్యమైన విద్యుత్తు మైనార్టీలకు షాదీఖానా రెండవ మూడవ వార్డులల్లో కలిసి ఉన్న ఇరుకుగా ఉన్న చిట్యాల రోడ్డును వైడింగ్ చేసి సెంట్రల్ లైట్లు వేసి సుందరంగా అభివృద్ధి చేశారని మత్స్యకారులకు సంఘ భవనం నిర్మించారని ప్రజలు తెలియజేశారు. ఈ పర్యటనలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ టిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి సోషల్ మీడియా నందిమల్ల అశోక్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు సమద్ పెండెం నాగన్న యాదవ్ . ఉంగ్లం తిరుమల్ ప్రేమ్ నాథ్ రెడ్డి రమేష్ నాయక్ గులాం ఖాదర్ నందిమల్ల రమేష్, ఇమ్రాన్ బీచుపల్లి యాదవ్ నాగనముని నాగమ్మ ఫజల్ ఓకే పాషా ఖలీల్ హాలీం గోకం శివ షేక్ జహంగీర్ సూర్యవంశం ముని కుమార్ ప్రభాకర్ సంతోష్ మాలిక్ వాహీద్ పేట తిరుపతయ్య నిరంజన్ సంతోష్ గోకం కృష్ణ బొడ్డుపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు

గంధం పరంజ్యోతిటిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి వనపర్తి టౌన్

# రవాణా శాఖ మంత్రిని కలిసిన వనపర్తి ఎమ్మెల్యే.

ఉదయం న్యూస్ వనపర్తి



తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ, BC సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్ గౌడ్ గని సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రత్యేకంగా కలిశారువనపర్తి జిల్లా కేంద్రంలో రవాణా శాఖ (RTO) నూతన కార్యాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన.... వనపర్తి మండలం అప్పాయపల్లి గ్రామ శివారులో రూ 9.50 కోట్లతో జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని నిర్మించేందుకు త్వరలోనే జీవో జారీ చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అన్నప్రసాద పథకానికివిరాళం

ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం



సోమవారం రోజున శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద వితరణ విరాళం రూ. 1,000,00/-లను శ్రీ అమిత్‌కుమార్ మన్నూర్, గుల్బర్గా, కర్ణాటక వారు విరాళాన్ని అందజేశారు. పర్యవేక్షకులు పి. దేవిక, సీనియర్ అసిస్టెంట్ సి.హెచ్. కోమలికి అందజేయడం జరిగింది. అనంతరం దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి

# శ్రీశైల దేవస్థానం లో మొక్కలునాటే కార్యక్రమము


ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం



పర్యావరణ పరిరక్షణకు మరియు క్షేత్రాన్ని మరింతగా సుందరీకరించేందుకు శ్రీశైలక్షేత్ర పరిధిలో పలుచోట్ల మొక్కలను నాటబడుతున్నాయి. ఈ వర్షాకాలం ముగిసేలోగా కనీసం 3000 మొక్కలు నాటేవిధంగా ప్రణాళికలు రూపొందించబడ్డాయి.ముఖ్యంగా దేవతా వృక్షాలు, నీడనిచ్చేమొక్కలు, పూలచెట్లు, సుందరీకరణ మొక్కలు ఆయా ప్రదేశాలలో నాటేవిధంగా సమగ్ర విధానాన్ని రూపొందించడం జరిగింది. మొత్తం మొక్కలలో 30% మేర దేవతావృక్షాలు నాటడం జరుగుతుంది. ఈ దేవతా వృక్షాలలో బిల్వం, కదంబం, రుద్రాక్ష, తెల్లమద్ది, ఉసిరి, రావి, మేడి, వేప మొదలైన వృక్షాలు నాటబడుతాయి.అదేవిధంగా పలు పార్కింగ్ ప్రదేశాలు, ఆరుబయలు ప్రదేశాలు మొదలైన చోట్ల నీడనిచ్చే చెట్లు నాటబడుతున్నాయి. వలయరహ దారికిరువైపులా కూడా మరిన్ని మొక్కలు నాటడం జరుగుతోంది.ఈ మొక్కలు నాటే కార్యక్రమములో భాగంగా పంచమఠాల చుట్టూ దేవతా మొక్కలు నాటబడుతున్నాయి.కాగా సోమవారం రోజు (30.06.2025) విభూతిమఠం ప్రాంగణములో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు ఉసిరి, జమ్మి, పొగడ, కదంబం, తెల్లమద్ది మొక్కలను నాటడం జరిగింది.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ నాటిన చెట్ల సంరక్షణపట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉద్యానవన అధికారులను ఆదేశించారు. క్రమం తప్పకుండా మొక్కలకు నీళ్ళు పోస్తుండాలన్నారు. పంచమఠాల వద్ద మరింత ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించేందుకు దేవతామొక్కల పెంపకం ఎంతో దోహదం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమములో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు, అర్చకులు, ఉద్యానవన అధికారులు జి. ఈశ్వరరెడ్డి, యస్. లోకేష్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సింగయ్య పల్లి శివాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి రూ. 50 లక్షలు మంజూరు

ఉదయం న్యూస్ వనపర్తి



వనపర్తి MLA ప్రత్యేక చొరవ...GO MS NO 726 జారీ చేసిన ప్రభుత్వం దేవాదాయశాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ కి కృతజ్ఞతలు తెలిపిన వనపర్తి ఎమ్మెల్యే తూడి. మేఘారెడ్డి వనపర్తి నియోజకవర్గం నర్సింగయ్య పల్లి గ్రామంలో శివాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి ప్రభుత్వంలిబి GO MS NO 726 ద్వారా రూ.50 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారుఈ నిధుల మంజూరికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఇన్చార్జ్ మంత్రివర్యులు ఇంచార్జి మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ కి, జిల్లా జూపల్లి కృష్ణారావు కి, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి కి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# ముగ్గురు అంతర జిల్లా దొంగల ముఠా అరెస్ట్.

**సుమారు 250 గ్రాముల బంగారం, 14 వేల రూపాయల నగదు స్వాధీనం**

**రాజంపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.వి.రమణ .**

బద్వేలు ఉదయం ప్రతినిధి





ఖచ్చితమైన నమ్మకమైన సమాచారం మేరకు, పంచాయతీ దారులు నంద లూరు పోలీస్ స్టేషన్ సిబ్బందితో, నందలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గాపురం క్రాస్ రోడ్ వద్ద ఒకే కుటుంబానికి చెందిన, 1) ఆవుల సంజీవు, వయస్సు: 60 సం!!లు, 2) ఆవుల ఈశ్వరమ్మ, వయస్సు: 50 సం!! లు, 3) ఆవుల ప్రమీల వయస్సు 23 సం!! లు వీరు ముగ్గురు నంబుల పూలకుంట (ఎన్.పి.కుంట),శ్రీ. సత్యసాయి జిల్లా కు చెందిన వీరు, బ్యాగులు పట్టుకొని ఉండి, పోలీసు వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా, నందలూరు ఎస్ఐ వి.మల్లికార్జున రెడ్డి , రాజంపేట రూరల్ సిఐ బి.వి. రమణ , సీసీఎస్ సిఐ, యం.చంద్రశేఖర్ వారి సిబ్బంది ఆ ముగ్గురు వ్యక్తులను వెంబడించి పట్టుకొని తనిఖీ చేయగా, వారి వద్ద నుండి సుమారు 250 గ్రాముల (సుమారు పావు కేజీ) బంగారము (విలువ సుమారు 25,00,000/- రూపాయలు విలువ) 14,000 రూపాయల నగదు స్వాదీన పరచుకోవ దం జరిగింది. పై ముద్దాయిలు జనసమూహం ఉన్నచోట, బ్యాగ్ లు దొంగతనాలు చేసే అంతర జిల్లా దొంగల ముఠా. బస్టాండ్ లు రైల్వేస్టేషన్లు, ముఖ్యంగా మహిళలు ఉన్న చోట దొంగతనం చేస్తూ ఉంటారు. ఈ ముగ్గురి పై నందలూరు లో 2 కేసులు.. ఏపీఎస్ఆర్టీసీ బస్సులో ఒక మహిళ దగ్గర ఉన్న బ్యాగ్ లో చిన్న బ్యాగ్ దొంగతనం, నందలూరు బస్టాండ్ లో ఒక మహిళ దగ్గర ఉన్న బ్యాగ్ లో చిన్న పర్స్ లో 14,000 రూపాయల నగదు దొంగలించారు. అవే కాకుండా వేంపల్లి, పులివెందుల, అనంతపురం 3 టౌన్, ఆళ్లగడ్డ టౌన్ నంద్యాల 1 టౌన్ లలో కూడా ఇదేవిదంగా దొంగతనాలు చేసినట్లు మా విచారణలో తేలిందని. వీరిపై 7 కేసులు నమోదు అయినట్లు సీఐ స్పష్టం చేశారు. వీరిని అరెస్టు చేసి నందలూరు పోలీసు స్టేషన్ కేసులోని ముద్దాయిలుగా గుర్తించి, అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. ఈ ముద్దాయిలను అరెస్టు చేసి వారి నుండి సుమారు 250 గ్రాముల (పావు కేజీ) బంగారము (విలువ సుమారు 25,00,000/- లక్షల రూపాయలు విలువ) మరియు 14,000 రూపాయల క్యాష్ సీజ్ చేయడంలో ప్రతిభ కనబరిచిన నందలూరు యస్ఐ.వి.మల్లికార్జున రెడ్డి, నందలూరు సిబ్బందిని,

జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు అభినందిం చారు.ఈ కేసులో ప్రతిభ కనబరచిన నందలూరు ఎస్ఐ వారి సిబ్బంది పేర్లను రివార్డ్ నిమిత్తం ఎస్పీకి సిఫార్స్ చేసినట్లు సీఐ తెలిపారు

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



అధికారులకు సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా ఎల్లప్పుడూ అండగా ఉంటాం
పదవి విరమణ చేసిన పోలీసు అధికారులకు కమిషనర్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోల కార్యక్రమం.సిద్దిపేట్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘంగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు.
జాలిగామ బాల మల్లయ్య, ఎస్బి ఎస్ఐ, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ, ఎస్ఐ వరకు అంచలంచలుగా పదవోన్నతి పొంది ఉమ్మడి మెదక్ జిల్లా సిద్దిపేట లో పనిచేయడం జరిగింది. డిపార్ట్మెంట్లో వరకు 36 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినారు. ఎడ్ల పవన్ కుమార్, ఏఎస్ఐ, కోహెడ పోలీస్ స్టేషన్, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ, వరకు అంచలంచలుగా పదవోన్నతి పొంది ఉమ్మడి కరీంనగర్ జిల్లా, సిద్దిపేట జిల్లాలో పనిచేయడం జరిగింది. డిపార్ట్మెంట్లో 42 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినారు.
వుప్పల సత్యనారాయణ, ఏఎస్ఐ, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ వరకు పదవోన్నతి పొంది ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సిద్దిపేట జిల్లాలో పనిచేయడం జరిగింది. డిపార్ట్మెంట్లో 42 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినారు. అబ్దుల్ బాసిత్ ఏఆర్ ఎస్ఐ, సిఏఆర్ హెడ్ క్వార్టర్ సిద్దిపేట, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఆర్ఎస్ఐ వరకు పదవోన్నతి పొంది ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సిద్దిపేట జిల్లాలో పనిచేయడం జరిగింది. డిపార్ట్మెంట్లో 34 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినారు.
పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను అభినందించి సన్మాన పత్రం మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సర్వస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం జరుగుతుంది. ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేస్తు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. సిద్దిపేట పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని తెలిపారు.ఈ సమావేశంలో పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారుల విధి నిర్వహణలో ఎదురైయిన అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు, అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన పోలీస్ అధికారుల సేవలు వినియోగించుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు రవీందర్ రెడ్డి, నరసింహులు, సదానందం, రవీందర్, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్ గౌడ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ పూర్ణచందర్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, రిటైర్డ్ అయిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా మహిళా మోర్చా

ఉదయం న్యూస్ వనపర్తి



29-6-25 రోజు బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధా డాక్టర్ పూరి సురేష్ శెట్టి టీ డబ్ల్యూ జె ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు గా ఎన్నికైన సందర్భంగా వారి ఇంటికి వెళ్లి వారికి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అశ్విని రాదా మాట్లాడుతూ పూరి సురేష్ శెట్టి మహిళలకు కూడా తన సపోర్టు చేస్తున్నారని కులమతాలకు అతీతంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి పూరి సురేష్ శెట్టి అన్నగారు మా మహిళా కార్యక్రమాలకు కూడా వారి సహకారం ఉంటుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కవిత రాష్ట్ర మహిళా మోర్చా కమిటీ మెంబర్ అలివేలు తదితరులు పాల్గొన్నారు



# పదవీ విరమణ చేసిన పంచాయతీ కార్యదర్శి చిన్న వెంకటేశుకు ఘనంగా సన్మాన

తుగ్గలి:ఉదయం న్యూస్:

తుగ్గలి మండల పరిధిలోని గల బొందిమడుగుల గ్రామపంచాయతీ కార్యదర్శి చిన్న వెంకటేశు సోమవారము పదవి విరమణ చేయడంతో ఆయనకు మండల పరిషత్తు కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు,రాజకీయ పార్టీ నాయకులు,మండల ప్రజలు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. డిప్యూటీ ఎంపీడీవో పి.శ్రీహరి అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వమోహన్ మాట్లాడుతూ పదవీ విరమణ చేసిన చిన్న వెంకటేశు పని చేసిన ప్రతి గ్రామంలో ప్రజల చేత ప్రశంసలు పొందారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా కమిటీ సభ్యులు వెంకటపతి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి చిన్న వెంకటేశు తన ఉద్యోగరీత్యా పనిచేస్తూ అన్ని రాజకీయ పార్టీల నాయకుల నుండి ప్రశంసలు అందుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు.సన్మాన గ్రహీత చిన్న వెంకటేష్ మాట్లాడుతూ తాను ఉద్యోగరీత్యా విధులు ఎక్కువగా తుగ్గలి మండలంలోని అన్ని గ్రామాలలో పని చేశానని,ప్రజలు తనకు విధి నిర్వహణలో చాలా సహకారం అందించారని,అలాగే మండల పరిషత్ అధికారులు కూడా తనకు ఉద్యోగరీత్యా ఎంతో సహకరించారని తెలిపారు.

# బీ అర్ యస్ పార్టీ నాయకుని పరామర్శించిన మాజీ మంత్రి.

ఉదయం న్యూస్ వనపర్తి.



వనపర్తి మండలం, చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన,బీ అర్ యస్ నాయకులు విష్ణు గౌడ్ కి నిన్న బైక్ యాక్సిడెంట్స్ అయ్యింది. ఇట్టి విషయం తెలుసుకొని నేడు వారి నివాసానికి వెళ్లి కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి . మాజీ మంత్రి వెంట వనపర్తి మండల పార్టీ అధ్యక్షులు కే మాణిక్యం, నాయకులు,ధర్మ నాయక్,దేగ మహేశ్వరరెడ్డి,చిట్యాల రాము, మాజీ ఎంపీటీసీ ధర్మశాస్త్రీ,హర్షవర్ధన్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు భగవంతు సింగిల్ విండో డైరెక్టర్ బాలయ్య, సత్యం చారి, ఉప సర్పంచ్ అంజి, గ్రామ మాజీ రైతు సమితి అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి,ఎండి శంషుద్దీన్,బి.ఆర్.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లోకకల్యాణార్థం పంచమఠాలలో పూజాదికాలు

ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం



లోక కల్యాణార్థం పంచమఠాలలో సోమవారం రోజు 30.06.2025 ఉదయం విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది. కాగా సోమవారం రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్ని పఠించారు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి. కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి. శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడుతున్నాయి.
కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి.
అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి. ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, సహాయ కార్యనిర్వహణాధికారి ఎం.హరిదాసు, ఉపప్రధానా ర్చకులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# రిసోర్స్ పర్సన్ లకు ట్యాబులు పంపిణీ

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు?విజయమ్మ మునిసిపల్?కమిషనర్ నర్సింహారెడ్డి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ లో పనిచేసే రీసోర్స్?పర్సన్లు కు సోమవారం ట్యాబ్లెట్లు అందజేశారు.
ఈ ట్యాబ్‌లు డేటా నమోదు, ఫీల్డ్ వర్క్, కార్యక్రమాల సమగ్ర నిర్వహణకు ఉపయోగపడతాయి అని వారు తెలిపారు

# చిన్నారుట్ల గ్రామంలో కరెంటు సరఫరా చేయాలి

ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం ప్రాజెక్ట్



సోమవారం ప్రకాశం జిల్లా దోర్నాల మండలం చిన్నారుట్ల చెంచు గిరిజన గ్రామంలో కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం మండల కార్యదర్శి కే వెంకటేశం అధ్యక్షతన సమావేశం జరిగింది. అనంతరం ఆ సంఘం గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దోర్నాల శ్రీశైలం జాతీయ రహదారి పక్కన నల్లమల్ల అడవిలో చిన్నారుట్లలో చెంచు గిరిజన గూడెం ఏర్పడి దాదాపు 70 సంవత్సరాల క్రితం అక్కడ చెంచులు నివాసం ఉంటున్నారని, అధికారులు ఇప్పటికి రెండుసార్లు ఈ గూడానికి కరెంటు ప్రపోజల్ పెట్టారని చెప్పినప్పటికీ ఇంతవరకు చినారుట్ల చెంచు గిరిజన గుడానికి కరెంటు కు నోచుకోలేదని చెంచులు వాపోతున్నారు. ఇదిలా ఉంటే సోలార్ లైట్లు ఉన్న ఆ గూడానికి తాగునీరు వీధిలైట్లో ఉంటాయని సోలార్ పనిచేయకపోతే చెంచు గిరిజన గూడెం లో నివాసం ఉంటున్న చెంచులు వన్య మృగాలకు భయపడి బ్రతకాలి అని వారు వాపోయారు. కనీసం తాగడానికి నీళ్లు సరిగా ఉండట్లేదని ఎప్పుడో నిర్మించుకున్న పాత ఇళ్లల్లో నివాసముంటున్నావని ఎప్పుడు కూలిపోతాయో మాకు తెలియదని భారీగా వర్షాలు కురిసినప్పుడు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని. వారు వాపోయారు భూములు ఉన్నప్పటికీ అడవి హక్కుల చట్టం కింద ఉన్నప్పటికీ భూమి పట్టాలు ఇవ్వలేదని.. ఇప్పటికీ ప్రాథమిక హక్కుల్లో భాగంగా రావలసిన ఆధార్ రేషన్ కార్డు ఆరోగ్యశ్రీ కార్డులు లేవనివారు వాపోయారు. కొంతమందికి పెళ్లిళ్లు ఒకే ఇంట్లో అందరూ కలిసి ఉంటున్నారు. ఇల్లు కారుతున్నాయని వారు తెలిపారు. విష జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నామని మాకు దోమతెరలు పంపిణీ చేయాలని. ఇల్లు కారకుండా తాత్కాలంగా ప్లాస్టిక్ పట్టాలు ఇవ్వాలని. గ్రామీణ ఉపాధి పని గతంలో ఐటిడిఏ అధికారులు పనిచేస్తే మాకు డబ్బులు వచ్చాయని జనరల్ లో కలపడం వల్ల మాకు కొంతమందికి అకౌంట్లు లేకపోవడంతో ఆ డబ్బులు గ్రామీణ ఉపాధి పని గతంలో ఐటిడిఏ చెంచులకు జరిగేదని అలాగని కొనసాగించాలని వారు కోరారు. భూమి లేని నిరుపేదల చాలామంది ఉన్నావని లేని వారందరికీ ప్రభుత్వం పై దగ్గరలో సాగు భూమి కుటుంబానికి ఇవ్వాలని. మా గూడెంలో 140 కుటుంబాల వారు ఇక్కడే నివసిస్తున్నామని అయితే మా పిల్లలకు ఇక్కడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల రెండో తరగతి వరకు ఉన్నాదని అదనంగా ఏడవ తరగతి వరకు పెంచాలని చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలి. బయటికి వెళ్లాలంటే భయంగా ఉందని మా అందరికీ చార్జింగ్ లైట్లు ఇవ్వాలని. ఈ సమస్యలను పరిష్కరించకపోతే చెంచులందరిని కూడగట్టుకుని మా చెంచుల సమస్యల పరిష్కరించేంత వరకు ఐటిడిఏ కార్యాలను ముట్టడిస్తామని చెంచులు చెంచు గిరిజన మహిళలు అధికారులకు హెచ్చరించారు. ఈ సమావేశంలో కొమరం భీమ్ ఆదివాసి గిరిజన సంక్షేమ సంఘం కే గురవయ్య ప్రెసిడెంట్ అంకన్న కే నాగన్న సిహెచ్ లింగన్న టి నాగమ్మ కే మూగమ్మ కే వెంకటేశం కే అంజన్న కే బయన్న. పోలయ్య టి గంగన్న అంజన్న. చెంచు గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ లక్ష్యాలను సాధించాలి

రాయచోటి, జూన్ 30:(ఉదయం ప్రతినిధి)



స్వర్ణాంధ్ర విజన్-2047 పకడ్బందీ అమలులో భాగంగా నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకుగా సచివాలయ సిబ్బంది అత్యంత చురుకుగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సుపరిపాలన తొలి అడుగు, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్‌పై ఎంపీడీఓలు, తాసిల్దార్లు, స్పెషల్ అధికారులతో సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సిపిఓ డిఆర్డిఏ పిడి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్‌లో భాగంగా నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ లో ప్రభుత్వం నిర్దేశించిన 10 ప్రధాన సూత్రాలతో కార్యాచరణ ప్రణాళికను నిర్దేశించుకుని జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. డేటా మేనేజ్మెంట్, డేటా అనాలసిస్ లో సచివాలయ సిబ్బంది అత్యంత చురుకుగా పనిచేయాలన్నారు. ప్రభుత్వా లక్ష్యాలు సాధించేందుకు తపనతో పని చేయాలన్నారు. ఇకనుండి నియోజకవర్గ యూనిట్లే కీలకం కానున్నాయన్నారు. ప్రధానంగా పేదరికం లేని సమాజం, ఉద్యోగాల కల్పన, నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, వ్యవసాయ సాంకేతికత, అంతర్జాతీయ స్థాయి రవాణా సదుపాయాలు, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు-బ్రాండింగ్, స్వచ్ఛాంధ్ర, డీప్‌టెక్ విభాగాలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్దేశించారని ఈ దిశలో పయనించేందుకు ఎంపిక చేసిన సచివాలయ సిబ్బంది అత్యంత చురుకుగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో గుర్తించిన బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకుని వాళ్ల ఉన్నతికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం సూచించిన నిర్దిష్ట లక్ష్యాలతో ముందుకు వెళ్లి అన్ని పారామీటర్లలో 15 శాతం వృద్ధి రేటు సాధించాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్-2047 తీసుకొస్తే దానికి అనుబంధంగా రాష్ట్రంలో స్వర్ణాంధ్ర-2047 విజన్ రూపకల్పనకు నిరంతర కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం కింద గృహ వినియోగదారులు తమ ఇళ్ల పైకప్పుపై సోలార్ రూఫ్ టాప్ లను ఏర్పాటు చేసుకోనేలా విస్తృత అవగాహన కల్పించాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. యోగాంధ్ర కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించి విజయవంతం చేశారని కలెక్టర్ సంబంధిత అధికారులను అభినందించారు. లిజిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24లి7 ప్రకారం నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని, ఈవీఎంల గోదామును పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగారాయచోటి పట్టణం మార్కెట్ యార్డ్ లో ఉన్న ఈవీఎం గోదామును గురువారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల సమక్షంలో గోదాము లోపల భద్రపరిచిన ఆయా ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా చర్యలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన సందేహాలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ తన చాంబర్లో వివిధ పార్టీల ప్రతినిధులతో ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనాభా పెరిగిన చోట్ల పోలింగ్ కేంద్రాలు పెంచడం పోలింగ్ కేంద్రాల మార్పులు చేర్పులు తదితర అంశాలలో సందేహాలు మరియు సూచనలను సంబంధిత ఈఆర్ఓలకు సమర్పించాలని పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె. మధుసూదన్ రావు, ఆర్డిఓ ఏ. శ్రీనివాస్, తాసిల్దార్ నరసింహ కుమార్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రజా విజ్ఞప్తులను నిశితంగా పరిశీలించి సమస్యలను ఎప్పటికప్పుడు బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రజా సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అత్యంత ప్రాధాన్యతతో జవాబుదారితనంతో పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అందిన ఫిర్యాదులపై కూడా ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత కాలవ్యవధిలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంపై సీఎంఓ కార్యాలయం నేరుగా పర్యవేక్షిస్తున్న నేపథ్యంలో ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతి సమస్యకు సంబంధించిన పరిష్కారంతోపాటు ప్రజల నుంచి సేకరించిన ఫీడ్ బ్యాక్ ను కూడా ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తోందని... ఈ విషయాన్ని గుర్తెరిగి అధికారులందరూ ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించే దిశలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే బియాండ్ ఎస్ఎల్ఏ ఉన్న దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# బాధితుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలి: ఎస్పి అఖిల్ మహాజన్

అదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఉదయం న్యూస్



సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం నిర్వహణ 73 ఫిర్యాదులు జిల్లా ఎస్పీకి నేరుగా సమర్పించిన జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు.
ఫోన్ ద్వారా సిబ్బందికి ఆదేశాలిచ్చి సమస్యలపై పరిష్కరించాలని దిశ నిర్దేశం.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్. ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి నేరుగా పోలీసు ముఖ్య అధికారికి తమ సమస్యలను విన్నవించుకున్నారు. సమస్యలను విన్న వెంటనే జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి బాధితుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడే పోలీసు వ్యవస్థ పై వారికి నమ్మకం మరింత పెరుగుతుందని తెలిపారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో దాదాపు 73 ఫిర్యాదులు పోలీసు ముఖ్య కార్యాలయానికి విచ్చేసి ప్రజలు అందించబడిన వెసులుబాటును వినియోగించుకున్నారు. అదేవిధంగా సుదూర ప్రాంతాల వారు జిల్లా ఎస్పీని నేరుగా సంప్రదించలేని వారు 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారం అందించాలని లేదా ఫిర్యాదులను వాట్సాప్ ద్వారా తెలియజేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. పోలీసు ముఖ్య అధికారిని సంప్రదించి ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్న జిల్లా ఎస్పీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, వామన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ రీసర్వేతో బీఎస్ఎఫ్ జవాన్‌కు అన్యాయం: న్యాయం చేయాలని దేశాయ్ నెట్‌వర్క్ అధినేత గురు రాజ్ దేశాయ్ డిమాండ్.

నందవరం(ఉదయం న్యూస్ )




మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు గురురాజ్ దేశాయ్ వినతిపత్రం అందజేశారు. గురురాజ్ దేశాయ్ మాట్లాడుతూ, నందవరం మండలం నాగలదిన్నె గ్రామానికి చెందిన బీఎస్ఎఫ్ జవాన్ షేక్ ఖలీల్ తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారని తెలిపారు. 1996లో గురుజాల గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 193బీ (ఖాతా నెం. 330)లో రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి, ఖలీల్ తల్లి నబూబీ పేరుపై రిజిస్ట్రేషన్ చేయించారు. 1996 నుంచి 2022 వరకు పాసుపుస్తకాలు, ఆన్‌లైన్ రికార్డులు, అడంగల్‌లో వారి పేర్లే ఉన్నాయని ఆయన వివరించారు.
అయితే, 2022లో వైసీపీ ప్రభుత్వం చేసిన భూముల రీసర్వేలో ఈ భూమి 1.32 సెంట్లకు తగ్గిపోయింది. మిగిలిన 0.68 ఎకరాల భూమి పక్క పొలంతో కలిసిపోయిందని, దీనివల్ల షేక్ ఖలీల్ తన భూమిని కోల్పోవాల్సి వచ్చిందని గురురాజ్ దేశాయ్ పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర అసంతృప్తి
సెలవుపై వచ్చిన జవాన్ షేక్ ఖలీల్ అప్పట్లోనే మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని గురురాజ్ దేశాయ్ తెలిపారు. నందవరం తహసీల్దార్ కార్యాలయం అధికారులకు పలుమార్లు విన్నవించినా వారు పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భార్యాపిల్లలను వదిలి దేశం కోసం సరిహద్దుల్లో రాత్రింబవళ్లు ప్రాణాలు పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న బీఎస్ఎఫ్ జవాన్లకు రెవెన్యూ అధికారులు చేస్తున్న న్యాయం ఇదేనా అని షేక్ ఖలీల్ ఆవేదన వ్యక్తం చేసినట్లు గురురాజ్ దేశాయ్ పేర్కొన్నారు. దేశం కోసం పోరాడుతున్న జవాన్ కు న్యాయం చేసి త్వరగా సమస్యను పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. జై జవాన్ జై కిసాన్ అంటూ అక్కడ దేశ సరిహద్దుల్లో మన దేశం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడుచూ జవాను, ఇక్కడ రైతన్న తన కాయకష్టంతో అహర్నిశలు శ్రమపడుచూ ప్రజలకు అన్నం పెడుచున్న కిసాన్ ఈ ఇద్దరికీ రెవిన్యూ అదికారులు న్యాయం చెయ్యలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి రామన్న గౌడు, యూత్ అధ్యక్షులు సాదిక్ , కె. శివ ,అబ్దుల్, సలీం,సుభాన్, డానియల్, విక్టర్, గని,సందీప్, వాజిద్ మరియు దేశాయ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# కురువలను చిన్నచూపు చూస్తున్న మంత్రాలయం టిడిపి అధిష్టానం...

కౌతాళం ఉదయం న్యూస్::



మంత్రాలయం నియోజకవర్గంలో టిడిపి అధిష్టానం చిన్న చూపు చూస్తుందని కురువ సంఘం కర్నూలు జిల్లా కార్యదర్శి మరియు కౌతాళం మండలం కురువ సంఘం అధ్యక్షులు కురువ వీరేష్ అన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో నీ నాలుగు మండలాలలో ఉన్న 7 సహకార సంఘాల సొసైటీ లలో కురువలకు ఒక్క సొసైటీ చైర్మన్ పదవి ఇవ్వకుండా ... అవమానపరిచిన తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి, నియోజకవర్గ నాయకత్వానికి అభినందనలు.. మంత్రాలయం నియోజకవర్గం లో 30 వేల నుంచి 35 వేల దాకా కురువలు ఓటర్లుగా ఉన్నారని ఇంతమంది ఓటర్లు ఉన్న నియోజకవర్గ నామినేటెడ్ పోస్టులకు అర్హత కల్పించకుండా చిన్న చూపు చూడడం తగదని హెచ్చరించారు... గత ప్రభుత్వ పాలకులు కురువలకు మండల స్థాయిలో నియోజకవర్గ స్థాయిలో రాష్ట్రస్థాయిలో కూడా పదవులు కల్పించారని ఇప్పుడున్న మంత్రాలయం టిడిపి అధిష్టానం దాన్ని ఒకసారి గుర్తుచేసుకొని నాలుగు మండలాలలో అవకాశం ఉన్నచోట కురువలకు ప్రాధాన్యత ఇవ్వాలని లేనియెడల తెలుగుదేశం పార్టీకి తీవ్ర నష్టం కలిగే ప్రభావం ఉందని ఆరోపించారు.. నాకు కౌతాళం సొసైటీ డైరెక్టర్గా అవకాశం కల్పించిన ఆ పదవికి నేను రాజీనామా చేస్తున్నట్లు పత్రికా సమావేశంలో ప్రకటించారు.. రానున్న రోజుల్లో కురువలను ఇలాగే చిన్న చూపు చూసుకుంటూ పోతే తగిన మూల్యం చెల్లించుకుంటారని అన్నారు... ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు శివకుమార్ రమేష్ బీరప్ప అనూమేశ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు....

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Postal Licence No. LKNL3-52(O) 2018 - 2020



# ఇలా చేస్తే తగ్గుతుంది..!



కొన్నిసార్లు.. ఏదో బరువు మోసినట్లు, మెడపై ఒత్తినట్లు.. మెడ నుంచి భుజాల వరకూ నొప్పి వస్తూ ఉంటుంది. ఇలా ఉంటే.. ఏ పని చేసుకోలేరు, చిన్న బరువు ఎత్తినా ఇబ్బందిగా ఉంటుంది. అదే పనిగా కంప్యూటర్ ముందు కూర్చొన్నా, వంటగదిలో గంటల కొద్దీ నిలబడి పనిచేసినా ఈ నొప్పి వస్తుంటుంది. ఈ నొప్పి నుంచి ఎలా ఉపశమనం పొందాలో ఈ స్టోరీలో చూద్దాం.

కుర్చీలో నిటారుగా కూర్చోవాలి. చేతులను అలాగే ఉంచి, భుజాలతో చెవులను తాకుతున్నట్లుగా చేయాలి. అలా 10-20 సార్లు చేయండి. ఆ తర్వాత నిటారుగా కూర్చొని మెడ వంచి తల భుజానికి ఆనేలా కొన్ని సెకన్లపాటు ఉంచాలి. ఇరువైపులా కొద్దిసేపు ఇలా చేస్తే నొప్పి నుంచి కొంత ఉపశమనం లభిస్తుంది.

నొప్పి ఎక్కువగా ఇబ్బంది పెడుతుంటే.. పని పక్కన పెట్టి, కొంచెం సేపు పడుకొని విశ్రాంతి తీసుకోండి. ఇంకా తగ్గకపోతే.. ఏదైనా క్లాత్‌లో ఐస్ క్యూబ్స్ వేసుకుని నొప్పి ఉన్న ప్రాంతంలో అద్ది ఉంచండి. 10-20 నిమిషాలు ఉంచితే నొప్పి దూరమవుతుంది. రోజులో కనీసం 3-4 సార్లు ఇలా చేస్తే నొప్పి కొంత తగ్గుతుంది.

చేతులను ముందుకు చాచి, ఒక్కో చేతిని సవ్య, అపసవ్య దిశల్లో సర్కిల్‌లో తిప్పాలి. ఇలా 5-10 నిమిషాలు చేసినా ఉపశమనం దొరుకుతుంది. %ంష్ట్రశీబశ్రీఎవతీ జూఖఱఅ మెడ నుంచి భుజం వరకు నొప్పి ఇబ్బంది పెడుతుంటే.. చేతులను పక్కకీ, ముందుకీ చాచండి.. ఆ తర్వాత కిందకి దించండి. కుర్చీలో మెడను వెనక్కి వాల్చినట్లు కూర్చున్నా మంచిదే.

శరీరం అలసి పోయినా.. ఏదో పొడుస్తున్నట్లుగా ఈ నొప్పి వస్తుందని నిపుణులు అంటున్నారు. అదే పనిగా కూర్చొని లేదా నిల్చొని ఉంటున్నామని అనిపిస్తే మధ్య మధ్యలో




నడవడం, కాసేపు చేతులు, మెడ స్ట్రెచింగ్ వంటివి చేస్తే ఈ సమస్య ఉండదు. గోరువెచ్చని నీటిలో కాస్త కళ్లుప్పు వేసుకొని స్నానం చేసినా వాపు కారణంగా వచ్చే నొప్పు తగ్గుతుంది. లేదా వేడినీటి కాపడమైనా సరిపోతుం ది. అయితే నేరుగా చర్మంపై పెట్టకండి. ఏంత చేసిన నొప్పి తగ్గకపోతే.. డాక్టర్‌ను సంప్రదిం చడం మేలు.

# చలికాలంలో వెల్లుల్లి తింటే..



చలికాలంలో డైట్‌లో చేంజెస్ చేయడం చాలా ముఖ్యం. కొన్ని ఫుడ్స్ తీసుకుంటే ఆరోగ్య సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చు. అందులో భాగంగా వెల్లుల్లి తినడం ఎందుకు ముఖ్యమో తెలుసుకుందాం.

చలికాలంలో వెల్లుల్లి తింటే చాల సమస్యలు దూరమవుతాయి. వెల్లుల్లిలో జలుబు, ఫ్లూ వంటి సమస్యలని దూరం చేసే ఎన్నో లక్షణాలు ఉన్నాయి. వెల్లుల్లిలో ఉండే కొన్ని పోషకాలు ఇమ్యూనిటీని బలంగా చేస్తాయి. దీంతో చాలా ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. అవేంటో తెలుసుకోండి.



వెల్లుల్లిలోని పోషకాలు.. వెల్లుల్లిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి ఇన్ఫెక్షన్లతో పోరాడేందుకు సాయపడతాయి. అల్లిసిన్ అనే సమ్మేళనం కూడా ఉంటుంది. ఇది ఇన్ఫెక్షన్స్ నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చు. వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. దీంతో ఫ్రీ రాడికల్స్ నుండి శరీర కణాలను దెబ్బతినకుండా కాపాడి ఇమ్యూనిటీని పెంచుతాయి.


జలుబు, ఫ్లూ.. చలికాలంలో జలుబు, దగ్గు వంటి సమస్యలతో చిన్నపిల్లలే కాకుండా పెద్దలు కూడా బాధపడుతుంటారు. అలాంటి వారు రెగ్యులర్‌గా వెల్లుల్లిని తినాలి. వెల్లుల్లిని పచ్చళ్ళ, కూరల్లో కలపి తింటే ఇమ్యూనిటీ పెరిగి జలుబు దూరమవుతుంది.

శరీర ఉష్ణోగ్రత పెరగడం.. వెల్లుల్లిలో వేడి పుట్టించే గుణాలు ఉన్నాయి. ఇవి శరీర ఉష్ణోగ్రతని పెంచి చలిని తగ్గిస్తుంది. వెల్లులి తీసుకుంటే రక్త ప్రసరణ పెరుగుతుంది. ఇది చేతులు, కాళ్ళకి వెచ్చదనాన్ని అందించి జలుబు నుండి ఉపశమనం అందుతుంది.

గుండె ఆరోగ్యం.. చలికాలంలో వెల్లుల్లి రసం తీసుకుంటే వ్యాధులని తగ్గించి గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రక్తపోటుని తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. రక్తప్రసరణ మెరుగ్గా ఉంటుంది. చలికాలంలో గుండెపోటు, ఇతర సమస్యలు దూరమవుతాయి.

ఇమ్యూనిటీ.. వెల్లుల్లిలోని అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, ఇమ్యునోమోడ్యులేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవన్నీ కూడా ఇమ్యూనిటీని పెరుగుతుంది. కాబట్టి, చలికాలంలో వెల్లుల్లి తినడం మంచిది. జీర్ణరసాలు, ఎంజైమ్స్ ఉత్పత్తిని ప్రేరేపించడంలో సాయపడుతుంది. ఆహారాన్ని జీర్ణం చేయడం, పోషకాలను గ్రహించడాన్ని సులభతరం చేస్తుంది. దీంతో ఆహారం నుండి అవసరమైన పోషకాలు శరీరానికి అందుతాయి.

# ఈ జాగ్రత్తలు కచ్చితంగా తీసుకోవాలి



మేకప్ అంటే అమ్మాయిలకు ఎంతిష్టమో స్పెషల్‌గా చెప్పనవరం లేదు. పార్టీలు, ఫంక్షన్స్ ఉన్నప్పుడైతే మేకప్ తప్పని సరి. ఇష్టంతోనే కాదు.. కొందరు వృత్తిలో భాగంగానూ రోజూ మేకప్ వేసుకోవలసి ఉంటుంది. రోజూ మేకప్ వేసుకుంటే.. అది చర్మంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. మేకప్ ఉత్పత్తుల్లో కెమికల్స్ కారణంగా చర్మం దెబ్బతింటుంది. మేకప్ కారణంగా చర్మం పొడిబారడం, మొటిమలు, వృద్ధాప్య ఛాయలు త్వరగా రావడం వంటి సమస్యలు ఎదురవుతూ ఉంటాయి. ప్రీ, పోస్ట్ మేకప్ తీసుకుంటే.. మేకప్ నుంచి చర్మాన్ని రక్షించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. చర్మాన్ని మేకప్ నుంచి రక్షించుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

సరైన బేస్ ఎంచుకోండి..



మీ రు మేకప్ వేసుకునేముందు, చర్మానికి సరైన బేస్ అప్లై చేయడం చాలా ముఖ్యం. పగటిపూట.. ఫౌండేషన్, క్రీమ్‌ను ధరించే ముందు ప్రైమర్ లాంటి ముగింపుని ఇచ్చే మాయిశ్చరైజర్‌లు, సన్‌స్క్రీన్‌లు అప్లై చేసుకోవడం చాలా ముఖ్యం. సాయంత్రం పూట మేకప్ వేసుకుంటుంటే.. నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌లను ఉపయోగించి చర్మాన్ని హైడ్రేట్ చేయడం ముఖ్యం, దాని తర్వాత.. మేకప్ ఎక్కుసేపు ఉండటానికి.. జెల్ ఆధారిత ప్రైమర్‌ను అప్లై చేయండి.



మేకప్ ఉత్పత్తులకు రంగు, సువాసన ఇవ్వడానికి వాటిలో విషపూరితమైన కెమికల్స్ వాడే అవకాశం ఉంది. ఈ కెమికల్స్ మీ చర్మానికి హాని చేస్తాయి. మీ మేకప్ ఉత్పత్తులలో హానికరమైన కెమికల్స్ లేకుండా జాగ్రత్తపడండి. పారాబెన్స్, ఫార్మాల్డిహైడ్, పాదరసం, థాలేట్స్, సీసం, సమ్మేళనాలు ఎండోక్రైన్ వ్యవస్థలు, సంతానోత్పత్తికి అంతరాయం కలిగిస్తాయి. ఈ కెమికల్స్ కారణంగా.. క్యాన్సర్ ముప్పు కూడా పెరుగుతుంది. మీరు సాధ్యమైనంత వరకు సహజ ఉత్పత్తులు వాడటానికి ప్రయత్నించండి. మీ చర్మానికి మాత్రమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా సురక్షితమైన మేకప్‌ను ఎంచుకోవడం చాలా ముఖ్యం.

మేకప్ బ్రష్‌లను శుభ్రం చేయండి.. మేకప్ అప్లై చేయడానికి ఉపయోగించే బ్రష్‌లు, స్పాంజ్‌లు, అప్లికేటర్‌లను శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. మీ మేకప్ బ్రష్‌లను యాంటిసెప్టిక్ లిక్విడ్ సబ్బుతో డీప్ క్లీన్ చేయాలి. బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్ ఉపయోగించి స్పాంజ్‌లను శుభ్రం చేసుకోవాలి. స్పాంజ్‌లను బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్‌తో శుభ్రం చేసుకోవచ్చు. ఇవి స్పాంజ్‌ల నుంచి కన్సీలర్, ఫౌండేషన్ మరకలను తొలగిస్తుంది. ప్రతిరోజూ మేకప్ వేసుకునే వారు.. వారానికి రెండుసార్లు మేకప్ బ్లష్‌లను శుభ్రం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బ్రష్‌లు, స్పాంజ్‌లను ఆరబెట్టడానికి హెయిర్‌డ్రైర్‌ను ఉపయోగించవచ్చు.

మేకప్ శుభ్రంగా రిమూవ్ చేయండి.. మేకప్‌ను సరిగ్గా రిమూవ్ చేయకపోతే.. చర్మ సమస్యలు ఎదురవుతాయి. మేకప్ తొలగించుకునే క్రమంలో రిమూవర్ ఉపయోగించినా.. గట్టిగా రుద్దుతూ మరీ శుభ్రం చేసుకుంటారు కొంతమంది. అయితే ఇలా చేయడం వల్ల చర్మం డ్యామేజ్ అయ్యే ప్రమాదమే ఎక్కువ అంటున్నారు నిపుణులు. అందుకే నెమ్మదిగా తొలగించుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో చర్మానికి జిడ్డుగా అతుక్కుపోయిన మేకప్‌ను ముందుగా కరిగించాల్సి ఉంటుంది. ఇందుకోసం మేకప్‌ను తొలగించే క్లెన్సర్లు బయట దొరుకుతాయి. కాస్త ఎక్కువగా మేకప్ వేసిన భాగంలో ఈ కాటన్‌ని కొన్ని సెకన్ల పాటు అలాగే ఉంచాలి. ఇలా చేయడం వల్ల మేకప్ కరిగిపో తుంది. అప్పుడు తొలగించడం సులభమవు తుంది. ఆ తర్వాత. . ఒక టీస్పూన్ కొబ్బరి నూనెను చేతు ల్లోకి తీసుకొని ముఖా నికి, మెడకు బాగా పట్టించి 2-3 నిమిషాల తర్వాత కాటన్ ప్యాడ్లతో తుడిచేసుకుంటే సరి. లిప్‌స్టిక్‌ను సైతం కొబ్బరినూనెతో ఇలాగే తొలగించుకోవచ్చు. కొన్ని రకాల మేకప్ రిమూవర్స్ చర్మంలోని సహజ సిద్ధమైన నూనెల్ని తొలగిస్తాయి. ఇలాంట ప్పుడు మేకప్ తొలగించుకొని, ముఖం శుభ్రం చేసు కున్న తర్వాత చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం తప్పనిసరి. ఇక పెదాలకు లిప్‌బామ్, కళ్లకు ఐ క్రీమ్.. వంటివీ ఆయా భాగాల్ని తేమగా ఉంచేందుకు తోడ్పడతాయి.

# ముఖం మెరుస్తుందట..



ముఖం అందంగా కనిపించాలని చాలా మంది రోజ్‌వాటర్ రాస్తుంటారు. కానీ, అందులో బంగాళాదుంప రసం కలిపి ముఖానికి రాస్తే మరింత కాంతివంతంగా మారుతుంది. పూర్తి వివరాలు తెలుసుకోండి. ఈ రెండింటిని కలిపి రాస్తే మొటిమలు, మచ్చలు తగ్గి ముఖం మెరుస్తుందట.. సాధారణంగా ముఖంపై మచ్చలు పోగొట్టి అట్రాక్టివ్‌గా కనిపించాలంటే బంగాళాదుంప రసం హెల్ప్ చేస్తుంది. దీని వల్ల చర్మానికి మేలు జరుగుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్, మినరల్స్, విటమిన్స్ చర్మాన్ని చక్కగా కనిపించేలా చేస్తాయి.

బంగాళాదుంప, రోజ్‌వాటర్..

బంగాళాదుంప రసం, రోజ్ వాటర్ కలిపి ముఖానికి అప్లై చేస్తే చర్మానికి మేలు జరుగుతుంది. అవేంటి? ఈ రెండింటిని కలిపి ఎలా అప్లై చేయాలి. వీటి వల్ల కలిగే లాభాలు ఏంటో పూర్తిగా తెలుసుకోండి.

మొటిమలు.. ఈ రెండింటిని కలిపి రాస్తే ముఖంపై మొటిమల సమస్య కూడా తగ్గుతుంది. రెండింటిని బాగా కలిపి ముఖానికి అప్లై చేసి తర్వాత సాధారణ నీటితో కడగాలి. ఇలా చేస్తే మొటిమల సమస్య తగ్గుతుంది.





పిగ్మంటేషన్.. మీ చర్మం నల్లగా ఉంటే బంగాళాదుంప రసం, రోజ్ వాటర్ రెండూ కూడా డార్క్ స్కిన్‌ని దూరం చేస్తుంది. చర్మం నల్లబడడం, పిగ్మంటేషన్ రెండింటిని దూరం చేస్తాయి. ఇందుకోసం రెండింటిని కలిపి చర్మానికి అప్లై చేసి 10 నుండి 15 నిమిషాల పాటు అలానే ఉంచి చర్మాన్ని క్లీన్ చేయండి. ఇక చర్మంపై ఏర్పడిన మచ్చల్ని తగ్గించడంలోనూ రోజ్ వాటర్, బంగాళాదుంప జ్యూస్ హెల్ప్ చేస్తుంది. ఈ రెండింటిని ఓ గిన్నెలో కలిపి అందులోనే పసుపు రాయండి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి 20 నిమిషాల తర్వాత ముఖాన్ని క్లీన్ చేస్తే మచ్చలు తగ్గి ముఖం కాంతివంతంగా మారతుంది.



# ఈ స్నాక్స్ తింటే.. బరువు కంట్రోల్‌లో ఉంటుంది..!

శీతాకాలంలో కొంతమంది బరువు పెరుగుతుంటారు. వాతావరణం చల్లగా ఉండటం, చలి వంటి కారణాల వల్ల.. వ్యాయమం చేయడానికి చాలామంది బద్ధకిస్తూ ఉంటారు. అంతేకాదు, ఈ సీజన్‌లో జీవక్రియ పనితీరు నెమ్మదిస్తుంది. దీంతో శరీరంలో పేరుకున్న ఫ్యాట్ కరగడానికి చాలా కష్టం అవుతుంది. దీంతో చాలామంది బరువు పెరుగుతారు. బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి మన డైట్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ సీజన్ కొన్ని హెల్తీ స్నాక్స్ మన డైట్‌లో చేర్చుకుంటే.. బరువును కంట్లోల్‌లో ఉంచడానికి సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. వీటిలో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి మీ ఆకలని కంట్రోల్‌లో ఉంచుతాయి, కేలరీ ఇన్‌టేక్ తగ్గిస్తాయి. తద్వారా బరువు కంట్రోల్‌లో ఉంటుంది. అంతకాదా, బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచడానికి, రోజంతా మిమ్మల్ని యాక్టివ్‌గా ఉంచడానికీ తోడ్పడతాయి.?

వేయించిన శనగలు.. మీ బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి, బరువు తగ్గించుకోవడానికి.. వేయించిన శనగలు బెస్ట్ స్నాకింగ్ ఆప్షన్. సెనగల్లోని ప్రొటీన్, ఫైబర్ కలిసి నెమ్మదిగా జీర్ణం కావడంతోపాటు ఆకలికి సంబంధించిన హార్మోన్ శాతాన్ని తగ్గిస్తాయి. ఫలితంగా క్యాలరీల శాతం తగ్గడంతో సెనగల్ని తినేవాళ్లలో బరువుతోపాటు నడుం చుట్టుకొలత కూడా తగ్గిందని నిపుణులు అంటున్నారు. సెనగల్లోని ఫైబర్ మలబద్ధకం సమస్యను దూరం చేస్తుంది. ఫైబర్ పొట్టలోని బ్యాక్టీరియాను ఆరోగ్యంగానూ ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌నీ తగ్గిస్తుంది.

బ్రెర్లీలు, యోగర్ట్.. యోగర్ట్‌లో ప్రొటీన్ అధికంగా ఉంటుంది.. ఇది కణజాలాలను నిర్మించడానికి, మరమ్మత్తు చేయడానికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్ రిచ్ బెర్రీలను పెరుగులో యాడ్ చేసుకుని తింటే.. శరీరానికి అవసమైన విటమిన్లు, మినరల్స్ అందిస్తుంది. గట్ ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

డార్క్ చాక్లెట్.. డార్క్ చాక్లెట్‌లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. రా కోకో పౌడర్, 80-90 శాతం డార్క్ చాక్లెట్ ఉన్నవే ఎంచుకోండి. ఇది చెడు కొవ్వును తగ్గించడమే కాదు రోగనిరోధక శక్తినీ పెంచుతుంది. రోజుకి 1 లేదా 2 క్యూబ్స్ తీసుకుంటే చాలు.





ఆల్మండ్ బటర్, యాపిల్ ముక్కలు.. యాపిల్స్‌లో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఫైబర్ మీ కడుపును నిండుగా ఉంచుతుంది, తద్వారా మీ అతిగా తినకుండా కంట్రోల్‌లో ఉంచుతుంది. ఇది మీరు బరువు పెరగకుండా సహాయపడుతుంది. ఆల్మెండ్ బటర్‌లోని ఆరోగ్యకరమైన కొవ్వులు శరీరానికి మేలు చేస్తాయి.



వేయించిన నట్స్.. బాదం, వాల్‌నట్స్, జీడిపప్పులు, పిస్తా వంటి డ్రైఫ్రూట్స్‌లో పోషకాలు అధికంగా ఉంటాయి. రోజూ గుప్పెడు వేయించిన డ్రై ఫ్రూట్స్ తింటే.. మీ కడుపు నిండుగా ఉంటుంది. ఈ గింజల్లోని ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు మీ బరువును కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను తగ్గించి.. మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.



ఉడకబెట్టిన చిలగడదుంపలు.. చిలగడ దుంపల్లో బీటా-కెరొటిన్, విటమిన్-ఈ, సి, బి-6, పొటాషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. వీటిల్లో గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, ఇది బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది. ఈ దుంపల్లో మనకి అవసరమైన ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది శరీర కణాల సామర్థ్యాన్ని పెంచి అన్ని భాగాలకు ఆక్సిజన్ సరఫరాని మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా రోగ నిరోధక వ్యవస్థకు కీలకమైన తెల్లరక్తకణాల ఉత్పత్తికి సాయపడతాయి. వీటిలో ఉండే కెరొటెనాయిడ్స్ యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తూ రక్తంలో చక్కెర స్థాయిని, ఇన్సులిన్‌ను నియంత్రిస్తాయి. తద్వారా తిన్న పదార్థాలు కొవ్వుగా మారకుండా చేస్తాయి. ఇవి స్నాక్ రూపంలో తీసుకుంటే.. మీ బరువు కంట్రోల్‌లో ఉంటుంది.

# జాబ్ ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. ఈ 5 ఫుడ్స్ అసలు తినొద్దు.. !

మీ డ్రీమ్ జాబ్ ఇంటర్వ్యూ కోసం మీరు చాలా బాగ రెడీ అయ్యారు. ఆ జాబ్ మీకే వస్తుంది అనే నమ్మకంతో ఉన్నారు. ఇంటర్వ్యూ చేసే వారి ఎదుట చాలా కాన్ఫిడెంట్‌గా కూర్చున్నారు. అంతా మీరు అనుకున్నట్లే జరుగుతుంది, ప్రతీది కరెక్ట్‌గా ఉంది అనుకునే సమయంలో.. మీ పొట్టలో గడబిడగా ఉన్నట్లు, కడుపులో నుంచి శబ్దాలు, నోటి నుంచి బ్రేవ్ మనే సౌండ్స్ వస్తే.. ఇంటర్వ్యూ చేసే వ్యక్తి మిమ్మల్ని వింతగా, అశ్చర్యంగా చూస్తూ ఉంటారు. ఈ పరిస్థితి మీకు ఎబ్బెట్టుగా అనిపించవచ్చు. మీరు ఇంటర్వ్యూకు వచ్చే ముందు తిన్న ఆహారం వల్ల ఈ వింత పరిస్థితి ఎదురయ్యే అవకాశం ఉంది.



ఇబ్బందికర పరిస్థితులను నివారించడానికి ఇంటర్వ్యూకు వెళ్లే ముందు పూర్తిగా నివారించాల్సిన కొన్ని ఆహారాలు ఉన్నాయి.



ఉల్లిపాయలు, వెల్లుల్లి.. ఉల్లిపాయలు, వెల్లుల్లి దాదాపు అన్ని వంటల్లో ఉంటాయి. అయితే, జాబ్ ఇంటర్వ్యూకు వెళ్లేటప్పుడు.. ఉల్లిపాయ, వెల్లుల్లి ఉన్న వంటకాలను తినకుండా ఉండటం మంచిది. ఈ రెండు ఆహారాలకు ఘాటైన వాసన ఉంటుంది, ఇవి నోటిద దర్వాసనకు కారణం అవుతాయి. మీ నోటి నుంచి దుర్వాసన వస్తే.. మిమ్మల్ని ఇంటర్వ్యూ చేసే వ్యక్తికి మీపై చెడు అభిప్రాయం కలుగిస్తుంది, మీరు శుభ్రంగా ఉండరనే అభిప్రాయం వారికి కలుగుతుంది. ఉల్లిపాయ, వెల్లుల్లి కడుపు ఉబ్బరం, కడుపులో అసౌకర్యం వంటి సమస్యలను కూడా కలిగిస్తాయి. ఒకవేళ మీరు ఇంటర్వ్యూకు ముందు వాటిని తిన్నా.. కచ్చితంగా బ్రష్ చేసుకోండి.



వేయించిన ఆహారం.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు వేయించిన ఆహారాన్ని నివారించండి. వేయించిన ఆహార పదార్థాల్లో.. నూనె ఎక్కువగా ఉంటుంది. ఇది అజీర్ణం, వికారం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. అవి మీ కడుపులో రంబ్లింగ్ శబ్దాలను కూడా కలిగిస్తాయి, ఇది చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. మీ ఇంటర్వ్యూకు వెళ్లే ముందు కచోరీ, ఫ్రెంచ్ ఫ్రైస్, పకోడి వంటి ఫ్రైడ్ ఫుడ్స్ తినొద్దు.




కెఫిన్.. చాలామంది ఇంటర్వ్యూలో యాక్టివ్‌గా సమాధానాలు చెప్పడానికి, రిఫ్రెష్‌గా ఉండటానికి.. కాఫీ, టీ లాంటి కెఫిన్ డ్రింక్స్ తాగుతుంటారు. అయితే, ఇంటర్వ్యూకు వెళ్లే ముందు ఇవి తాగితే.. మీ ఏకాగ్రత దెబ్బతింటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని వాటికి పూర్తిగా దూరం పెట్టడం మంచిది.



షుగర్ ఫుడ్స్.. ఇంటర్వూకు వెళ్లే ముందు.. స్వీట్స్, కేక్‌లు, డోనట్స్, చాక్లెట్స్, క్యాండీలు వంటి.. చక్కెర అధికంగా ఉండే ఫుడ్స్ తినొద్దు. ఇవి వికారం, వణుకుతున్న అనుభూతిని కలిగిస్తుంది. వాటికి బదులు ప్రొటీన్, ఫైబర్ రిచ్ ఫుడ్స్ తీసుకోండి. ఇవి మమ్మల్ని యాక్టివ్‌గా ఉంచుతాయి.

కార్బోనేటేడ్ డ్రింక్స్.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. కార్బోనేటేడ్ డ్రింక్స్‌కు దూరంగా ఉండాలి. వీటిలో చక్కెరతో పాటు కార్బన్ డై ఆక్సైడ్ కూడా ఉంటుంది. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. దీనికారణంగా గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఎదురవుతాయి.

# ఎమ్మెల్యేలూ.. తీరు మార్చుకోండి



అమరావతి: పార్టీ సమావేశం కంటే.. ఇతర కార్యక్రమాలే ఎమ్మెల్యేలకు ఎక్కువయ్యాయా అని తెదేపా అధినేత చంద్రబాబు ఆగ్రహించారు. విస్తృత సమావేశాలకే రానివారు.. ఇక తమ నియోజకవర్గాలకు ఏం చేస్తారని మండిపడ్డారు. తరచూ విదేశీ పర్యటనలు పెట్టుకునేవారు ఇక అక్కడే ఉండడం మంచిదని చురకలేశారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి పలువురు ఎమ్మెల్యేలు గైర్హాజరయ్యారు. దీనిపై ఆరాతీయగా.. కొందరు విదేశీ పర్యటనల్లో ఉన్నారని, మరికొందరు దైవదర్శనాలకు వెళ్లారనే సమాధానం వచ్చింది. మొత్తంగా ఆహ్వానితుల్లో 56 మంది రాకపోవడం, వారిలో 15మంది ఎమ్మెల్యేలు విదేశాల్లో ఉండడంపైనా చంద్రబాబు అసహనం వెలిబుచ్చారు. ముగింపు ప్రసంగం సందర్భంగా ఆయన ఎమ్మెల్యేలు, ఎంపీలకు పలు అంశాలపై ఒకింత ఘాటు హెచ్చరికలు చేశారు. నియోజకవర్గాలకు దూరంగా ఉండడం సరికాదని, ఎమ్మెల్యేలు తమ తీరు మార్చుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలతో మమేకమైతేనే భవిష్యత్తు ఉంటుందని గట్టిగా చెప్పారు. సమావేశానికి ఉదయం ఎంతమంది వచ్చారు? సంతకాలు పెట్టి ఎంతమంది వెళ్లిపోయారు? సమావేశం చివరివరకు ఎంతమంది ఉన్నారనే వివరాలు తన దగ్గర ఉన్నాయని చెప్పారు. తానా, ఆటా సమావేశాలకు వెళ్లేందుకు టికెట్లు బుక్ చేసుకున్న వారి వివరాలూ తమవద్ద ఉన్నాయని చంద్రబాబు చెప్పారు. ఇంటింటి ప్రచారం నేపథ్యంలో మంత్రులను సమీక్షల నుంచి మినహాయిస్తున్నామని, నెలరోజులూ నియోజకవర్గంలోనే ఉండాలని ఆదేశించారు.

**ఎమ్మెల్యేలకు ఎందుకింత ఉదాసీనత?**

కొందరు ఎమ్మెల్యేల ఉదాసీన వైఖరిపై చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 'కొంతమంది ఎమ్మెల్యేలు పాపులర్ అవుతున్నారు.. మరికొందరు పేరు తెచ్చుకోలేకపోతున్నారు. అయినా సమర్థించుకుంటున్నారు. సీరియస్‌గా పనిచేయట్లేదు. ఇవన్నీ ప్రజలు గమనిస్తారని గుర్తుంచుకోండి. నేనిచ్చిన సూచనలతో పనితీరు మార్చుకుంటే ఎమ్మెల్యేగా మళ్లీ గెలుస్తారు. లేదంటే మీ ఇష్టం.. అర్థం చేసుకుంటారనే స్పష్టంగా చెబుతున్నా. ఇక మొహమాటం ఉండదు' అని స్పష్టం చేశారు. 'క్షేత్రస్థాయిలో జనసేన, భాజపా శ్రేణులను సమన్వయం చేసుకోవాలి. నేను, పవన్‌కల్యాణ్ ఇచ్చిన పిలుపుతో ఓటు బదిలీ బాగా జరిగింది. ప్రతి నాయకుడు మూడు పార్టీలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలి' అని సూచించారు.

**హాజరైన మంత్రులు, తెదేపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు**

అదీ లోకేశ్ పట్టుదల..

'సరిగా పనిచేయలేని నాయకులకు పార్టీకి గట్టి పట్టున్న నియోజకవర్గం ఇస్తే దాన్నీ చెడగొడతారు. ప్రజల్లో రాణించగలిగే నాయకులకు ఎలాంటి నియోజకవర్గం ఇచ్చినా.. తమకు అనుకూలంగా మలచుకుని విజయం సాధిస్తారు' అని చంద్రబాబు పేర్కొన్నారు. '2019 ఎన్నికల్లో విశాఖపట్నం నుంచి పోటీచేయాలని లోకేశ్‌కు చెప్పా. అయితే తాను మంగళగిరిలోనే పోటీచేస్తానని చెప్పారు. ఎన్నికలకు నెల ముందు అక్కడికి వెళ్లి పోటీచేసి కొద్దితేడాతో ఓటమిపాలయ్యారు. తర్వాత ఐదేళ్లూ అక్కడే కష్టపడ్డారు. రాష్ట్రంలోనే మూడో అతిపెద్ద మెజారిటీ సాధించారు. అదీ ఆయన పట్టుదల.. మొదటిసారి గెలిచిన వాళ్లు ఇలాగే పనిచేయాలి' అని సూచించారు.

**పక్కనుండే నలుగురినే ప్రోత్సహిస్తే.. నష్టమే**

కొంతమంది ఎమ్మెల్యేలు తమ చుట్టూ ఉండే నలుగురినే ప్రోత్సహిస్తున్నారని.. ఇది వారితోపాటు పార్టీకి కూడా నష్టం కలిగిస్తుందని చంద్రబాబు సూచించారు. 'వరసగా మూడుసార్లు మెజారిటీ తక్కువ వచ్చిన బూత్‌లలో ఎక్కువసార్లు ప్రచారం చేయాలి. ఇది మంచి ఫలితం ఇస్తుంది. పాపులారిటీ రేటింగ్ రిపోర్టు కూడా ఎమ్మెల్యేలకు ఇస్తాం' అని చంద్రబాబు చెప్పారు.

**ఏదైనా సమస్యలుంటే నాతో చెప్పండి.. బయట మాట్లాడొద్దు**

'ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులకు ఏదైనా సమస్యలుంటే నా దగ్గర చెప్పండి. వ్యక్తిగతంగా ఎవరూ బయట మాట్లాడొద్దు' అని చంద్రబాబు స్పష్టం చేశారు. 'అత్యవసరమైతే ఒక మెసేజ్ పెట్టండి. వెంటనే మాట్లాడతా. లేదంటే కలుస్తా. నేనిచ్చే సమయం, గౌరవం ఎవరూ ఇవ్వరు. ఎక్కడా దొరకదు. దాన్ని దుర్వినియోగం చేసుకుంటామంటే మీ ఇష్టం' అని చెప్పారు.

> ప్రజలతో మమేకమైతేనే భవిష్యత్తు
>
> నా సూచనలు పాటిస్తే మళ్లీ ఎన్నికవుతారు.. లేదంటే ఇంటికే
>
> కొత్తగా ఎన్నికైన వాళ్లు.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
>
> జనసేన, భాజపా శ్రేణులతో సమన్వయం చేసుకోండి

## పార్టీ నాయకులంతా ప్రతి గడపా తొక్కాల్సిందే



అమరావతి: కుటుంబ సాధికార సారథి(కేఎస్ఎస్) మొదలు పొలిట్‌బ్యూరో సభ్యుల వరకు పార్టీ నాయకులంతా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా నెల రోజులపాటు ఇంటింటికీ వెళ్లాల్సిందేనని, ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించాలని విద్య, ఐటీశాఖల మంత్రి, తెదేపా ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పేర్కొన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో వేధింపులు, అక్రమ కేసుల్ని తట్టుకుని, పార్టీ విజయం కోసం కష్టపడ్డ కార్యకర్తల్ని విస్మరించవద్దని ఎంపీలు, ఎమ్మెల్యేలకు ఆయన స్పష్టం చేశారు. కార్యకర్తల్ని విస్మరించకుండా ఉండేందుకే ప్రతి నియోజకవర్గానికీ పరిశీలకుల్ని నియమించామని తెలిపారు. ఆదివారం తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. "మనం ఇచ్చిన హామీలన్నీ పూర్తిచేశామని చెప్పట్లేదు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇప్పటికే మెజారిటీ హామీలు నెరవేర్చాం. తల్లికి వందనం అమలుచేశాం. పింఛను రూ.4వేలకు పెంచి ఇస్తున్నాం. ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం. అన్నక్యాంటీన్లు ప్రారంభించాం.. ఇలా ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు చేస్తున్నాం" అని తెలిపారు. ఏడాది కాలంలో అమలుచేసిన కార్యక్రమాలపై ప్రాంతాల వారీగా కరపత్రాలు ముద్రించి పంపిస్తున్నామని, నియోజకవర్గం, గ్రామస్థాయిలో చేసిన అభివృద్ధిపై ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు కరపత్రాలు ముద్రించి.. రెండూ ప్రజలకు అందజేయాలని లోకేశ్ సూచించారు.

**అప్పట్లో 'కబ్' వ్యవస్థతో ప్రయోజనం లేదన్నాను**

"2024 ఎన్నికల్లో 94% సీట్లతో ప్రజలు గెలిపించారు. ఆ గెలుపు వెనుక మన కార్యకర్తల కష్టం చాలా ఉంది. నేను యువగళం పాదయాత్ర ప్రారంభించినప్పుడు కబ్ (క్లస్టర్, యూనిట్, బూత్) వ్యవస్థ ఏర్పాటుచేస్తున్నట్లు చంద్రబాబు చెప్పారు. ఇప్పటికే గ్రామ పార్టీ ఉందని, కబ్‌తో ఫలితం ఉండదని నేను చెప్పాను. చేసి చూపిస్తానని, దానివల్ల ఎలాంటి ఫలితాలు వస్తాయో చూస్తారని అప్పట్లో చంద్రబాబు చెప్పారు. క్లస్టర్, యూనిట్, బూత్ వ్యవస్థ వచ్చాకే పార్టీ మరింత బలోపేతమైంది. అనేక కార్యక్రమాలు చేయగలుగుతున్నాం"

## ఎమర్జెన్సీ పోరాట యోధుల్ని సదా స్మరించుకోవాలి

**123వ 'మన్‌కీ బాత్'లో ప్రధాని మోదీ**

**దేశంలో 95 కోట్ల మందికి సామాజిక రక్షణ**



దిల్లీ: దేశంలో ఎమర్జెన్సీ విధించినవారు రాజ్యాంగాన్ని హత్య చేసి, న్యాయవిభాగాన్ని కీలుబొమ్మగా మార్చుకోవాలని అనుకున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. నాటి నిర్బంధంపై పోరాడిన యోధులను కచ్చితంగా స్మరించుకోవాలని, అది రాజ్యాంగాన్ని కాపాడుకోడానికి మనల్ని ప్రేరేపిస్తుందన్నారు. దేశంలో ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు పూర్తవడాన్ని ఆదివారం నాటి 123వ 'మన్‌కీ బాత్'లో ప్రధాని ప్రస్తావించారు. ఎమర్జెన్సీపై గళమెత్తిన మొరార్జీ దేశాయ్, వాజ్‌పేయి, బాబూ జగ్జీవన్‌రామ్‌ల ఆడియో ప్రసంగాలను కాసేపు వినిపించారు. భారత జనాభాలో దాదాపు 95 కోట్లమంది (64 శాతం) ఏదో ఒక సామాజిక రక్షణ పథకంతో లబ్ధి పొందుతున్నట్లు అంతర్జాతీయ కార్మికసంస్థ తెలిపిందని మోదీ చెప్పారు. 2015 నాటికి సామాజిక రక్షణ ఫలాలు కేవలం 25 కోట్లమందికి అందేవని గుర్తు చేశారు. ఇటీవల అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని యావత్ ప్రపంచం జరుపుకొందని, అందరి జీవితాల్లో యోగా భాగమవుతోందని హర్షం వ్యక్తం చేశారు.

## వైద్య విద్యార్థుల స్టైపెండ్



### 15 శాతం పెంపు

హైదరాబాద్: రాష్ట్రంలో యూజీ, పీజీ వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల స్టైపెండ్‌ను ప్రభుత్వం 15 శాతం పెంచింది. వైద్య ఆరోగ్య శాఖ ఈ మేరకు జీవో విడుదల చేసింది. పెంచిన ఈ భత్యం ఈ ఏడాది జనవరి నుంచే అమల్లోకి వస్తుందని పేర్కొంది. ఈ పెంపుతో సీనియర్ రెసిడెంట్లు, సూపర్‌స్పెషాలిటీ కోర్సు చేసే వారికి ఇచ్చే గౌరవ వేతనం నెలకు రూ.లక్ష దాటింది. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా ఇంత మొత్తంలో భత్యం లేదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. తమ భత్యాలు 15 శాతం పెంచాలని లేని పక్షంలో జూన్ 30 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని జూనియర్ వైద్యులుప్రకటిం చారు. కోరినట్టుగా ప్రభుత్వం భత్యం పెంచడంతో సమ్మె యోచనను విరమిస్తున్నట్టు జూడాలు ఒక ప్రకటనలో తెలిపారు.

## రామచందర్‌రావు, ఈటలలో ఒకరికి అవకాశం!

హైదరాబాద్: భాజపా రాష్ట్ర అధ్యక్ష పదవికి తుది రేసులో ఇద్దరి పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌లలో ఒకరికి అవకాశం దక్కే వీలుందని విశ్వసనీయ సమాచారం. కాబోయే నూతన అధ్యక్షుడికి సోమవారం ఉదయం జాతీయ నాయకత్వం నుంచి ఫోన్ ద్వారా సమాచారం అందనున్నట్లు తెలిసింది. రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం నియమితులైన ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి, కేంద్ర మంత్రి శోభా కరంద్లాజె ఆదివారం రాత్రి హైదరాబాద్ చేరుకున్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ సోమవారం ఉదయం రానున్నారు. అధ్యక్ష ఎంపికలో కీలకమైన నామినేషన్ల ఘట్టం సోమవారం జరగనుంది. మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 4 వరకు భాజపా రాష్ట్ర కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఉంటుంది. నామినేషన్ వేసేది ఒకరేనని తెలిసింది.

**ఎవరి ధీమా వారిదే**





రాష్ట్ర అధ్యక్ష పదవికి మొదటి నుంచి నాలుగైదు పేర్లు వినిపించినా.. ఆదివారం పార్టీ వర్గాల్లో ఇద్దరి పేర్లపై ప్రధానంగా చర్చ జరిగింది. జాతీయ నాయకత్వం కొద్ది రోజుల క్రితమే తెలంగాణలోని ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు, రాష్ట్ర ముఖ్య నేతల అభిప్రాయాలను తీసుకొన్నట్టు తెలిసింది. సంఘ్ నేతలు, పార్టీలో ఆది నుంచి ఉన్న సీనియర్ నేతలు పలువురు రామచందర్‌రావు పేరును ప్రతిపాదించినట్లు సమాచారం. మరోవైపు ఈటల పేరు చాలా కాలంగా పరిశీలనలో ఉంది. బీసీ వర్గానికి అధ్యక్ష పదవిలో పార్టీ ప్రాధాన్యం ఇస్తుందన్న చర్చ నేపథ్యంలో అధిష్ఠానం బాధ్యతలు తనకే అప్పగిస్తుందని ఈటల గట్టి ధీమాతోనే ఉన్నారు. వీరిలో ఎవరి పేరును నాయకత్వం ప్రకటిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. భాజపా రాష్ట్ర అధ్యక్షుడి పేరు ప్రకటించాక పార్టీ శ్రేణులు సంబరాలు ఘనంగా చేయాలని పార్టీ నిర్ణయించింది. ఎన్నిక నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా మన్నెగూడలోని ఒక ఫంక్షన్ హాలులో ఆదివారం రాత్రి పార్టీ శ్రేణులు సన్నాహక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర భాజపా ఇంఛార్జ్ అభయ్‌పాటిల్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు జి.మనోహర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. జులై 1న ఎల్బీనగర్‌లోని ఒక ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర అధ్యక్షుడి పేరును పార్టీ అధికారికంగా ప్రకటించనుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.



### 'నేనే భాజపా రాష్ట్ర అధ్యక్షుడినైతే'..

హైదరాబాద్: భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా తనను నియమించాలని కోరుతూ.. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ విడుదల చేసిన ఓ వీడియో చర్చనీయాం శమవుతోంది. అందులో రాజాసింగ్ ఏమన్నారంటే.. 'నన్ను అధ్యక్షుడిగా చూడాలని చాలా మంది కార్యకర్తలు ఫోన్లు చేస్తున్నారు. అందుకే నాకో అవకాశం ఇవ్వాలని అధిష్ఠానాన్ని కోరుతున్నా. నన్ను నియమిస్తే.. పార్టీలో గోరక్షణ విభాగాన్ని ఏర్పాటు చేస్తా. గోరక్షణకు పాటుపడే కార్యకర్తలకు రక్షణగా నిలబడతా. భాజపా అవసరాన్ని గడపగడపకు చాటి చెబుతా. మనది హిందుత్వ, కాషాయ పార్టీ అని ప్రచా రం చేస్తా. మన ప్రభుత్వం వస్తే యోగి ఆదిత్య నాథ్ లా పనిచేస్తాం. ఎన్నికలకు ఆర్నెల్ల ముందే అభ్యర్థు లను ప్రకటిస్తాం. అధ్యక్ష పదవి ఎవరికిచ్చినా అభ్యం తరం లేదు. వీఐపీలా ఉండే వారు కాకుండా.. హిందుత్వం కోసం పనిచేసే వ్యక్తినే నియమిస్తే బాగుంటుంది. రాజాసింగ్ అధ్యక్షుడు కావొద్దని అడ్డుకునే ఒక బృందం పనిచేస్తోంది' అంటూ ముగించారు.


# మావోయిస్టుల అడ్డాగా రాష్ట్రాన్ని మార్చొద్దు

**నిజామాబాద్:**నిజామాబాద్ కిసాన్ మహా సమ్మేళన్ సభలో అభివాదం చేస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా. వేదికపై ధన్‌పాల్ సూర్యనారాయణ, ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, లక్ష్మణ్, బండి సంజయ్, కిషన్‌రెడ్డి, అర్వింద్, ఈటల రాజేందర్, పల్లె గంగారెడ్డి

ఇందూరు (నిజామాబాద్)లో పండించిన పసుపును విదేశాలకు ఎగుమతి చేసి విశ్వవ్యాప్తం చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చెప్పారు. జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు ద్వారా రైతుల నాలుగు దశాబ్దాల కలను ప్రధాని మోదీ సాకారం చేశారన్నారు. మావోయిస్టులు ఆయుధాలు విడిచి జనజీవన స్రవంతిలో కలవాలంటూ హితవు పలికారు. 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని తుదముట్టిస్తామని పునరుద్ఘాటించారు. రాష్ట్రాన్ని మావోయిస్టులకు అడ్డాగా మార్చొద్దని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. నిజామాబాద్‌లో ఆదివారం జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని అమిత్‌షా ప్రారంభించారు. అనంతరం స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన కిసాన్ మహా సమ్మేళన్ సభలో ఆయన ప్రసంగించారు. "ఆయుధాలు చేతపట్టుకున్న వారితో చర్చలు జరపలేం. ఇది మా ప్రభుత్వ విధానం కాదు. వారు అడవుల్లో 40 వేల మంది ఆదివాసీలను హతమార్చారు. పోలీసులనూ చంపారు. ఇప్పటికైనా మించిపోయింది లేదు. ఆయుధాల్ని విడిచి లొంగిపోవాలి. ఏడాదిన్నరలో 2 వేల మందికిపైగా జనజీవన స్రవంతిలో కలిశారు. మావోయిస్టులతో శాంతిచర్చలు జరపాలని కొందరు కాంగ్రెస్ నేతలు అంటున్నారు. మరి మావోయిస్టుల చేతిలో ప్రాణాలొదిలిన ఆదివాసీల కుటుంబాలకు మీరేం సమాధానం చెబుతారు? మావోయిస్టుల కారణంగా నిలిచిపోయిన అభివృద్ధి గురించి ఏం వివరణ ఇస్తారు?

**అవినీతి యథాతథం**

భారాస సర్కారు హయాంలో భారీ అవినీతి జరిగింది. ధరణి పోర్టల్, కాళేశ్వరం ప్రాజెక్టు, సింగరేణి, టీఎస్‌పీఎస్సీ తదితరాల్లో అవినీతి జరిగింది. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్క కేసు కూడా నమోదు చేయలేదు. గతంలో కేసీఆర్‌కు, ఆయన కుటుంబానికి తెలంగాణ ఏటీఎంగా మారింది. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో దిల్లీకి ఏటీఎంగా తయారైంది. భారాస పోయి కాంగ్రెస్ వచ్చినా అవినీతి మాత్రం పోలేదు. తెలంగాణ యువత, దళితులు, మహిళలు, బడుగు బలహీనవర్గాలవారు డబుల్ ఇంజిన్ సర్కారు రావాలని కోరుకుంటున్నారు. రానున్న కాలంలో తెలంగాణలో భాజపా అధికారంలోకి వస్తుంది. 2024లో మోదీ ఇచ్చిన హామీ మేరకు నిజామాబాద్ గడ్డపై జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేశాం. పసుపు ప్యాకేజింగ్, మార్కెటింగ్, ఎగుమతులకు ప్రత్యేక వ్యవస్థలు నెలకొల్పుతాం. నిజామాబాద్‌లో భారత్ ఎక్స్‌పోర్టు, భారత్ ఆర్గానిక్ లిమిటెడ్ శాఖలను ఏర్పాటు చేయనున్నాం. రైతులను అమెరికా, స్విట్జర్లాండ్, యూకే, ఆస్ట్రేలియా తదితర దేశాలకు పంపిస్తాం. వారు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే మా లక్ష్యంకేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అన్నారు. గతంలో ఎరువుల కొరతతో రైతులు అల్లాడేవారని, ఈ నేపథ్యంలో యూరియా కష్టాలు తీర్చేందుకు కేంద్రం రూ.3,500 బస్తాను రాయితీపై రూ.260కే అందిస్తోందని తెలిపారు. అయినా, తెలంగాణకు మోదీ ఏం ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నిస్తున్నారని, కాంగ్రెస్‌కు సాధ్యం కాని పసుపు బోర్డును నిజామాబాద్ రైతులకు వరంగా మోదీ మంజూరు చేశారని ఆయన చెప్పారు. ఎంపీ ధర్మపురి అర్వింద్ పసుపు అర్వింద్‌గా మారారని చమత్కరించారు. తెలంగాణ ప్రజలు అందరికీ అవకాశం ఇచ్చారని, వచ్చే ఎన్నికల్లో భాజపాకు అవకాశం కల్పించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కోరారు.



# పూర్తిస్థాయి దర్శకత్వం వహించేలే..




'సితారే జమీన్ పర్' అంటూ ప్రేక్షకుల ముందుకువచ్చి మనసులను కదిలించారు బాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఆమిర్ ఖాన్. విమర్శకుల ప్రశంసలు అందుకుంటోన్న ఈ సినిమా విజయం తర్వాత ఆయన ఓ ఇంటర్వ్యూలో పాల్గొని తనకు నటన అంటే ఎంతో ఇష్టమని తెలిపారు. అలాగే దర్శకత్వం వైపు వెళ్లకపోవడానికి గల కారణాన్ని వివరించారు. ఆమిర్‌ఖాన్ దర్శకత్వం వహించిన ఏకైక సినిమా 'తారే జమీన్ పర్'. హిట్ టాక్‌ను సొంతం చేసుకొని ఆయనకు పేరు తెచ్చిన ఆ సినిమా తర్వాత ఆయన దర్శకత్వం వహించలేదు. తాజాగా ఈ విషయంపై మాట్లాడుతూ.. 'పూర్తిగా దర్శకుడిగా మారకపోవడానికి ఏకైక కారణం నటనపై నాకున్న ఇష్టమే. ఈ పరిశ్రమలో దర్శకత్వం, నిర్మాణం రెండూ చాలా ఆసక్తికరంగా ఉంటాయి. ఒకవేళ నేను దర్శకత్వం వైపు వెళ్తే నటన బోరింగ్‌గా అనిపిస్తుంది. బోర్ కొట్టిన పనిని నేను చేయలేను. కాబట్టి నటన మానేస్తాను.

# తమ్ముడు చిత్రానికి ఎ సర్టిఫికెట్




టాలీవుడ్ నటుడు నితిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తమ్ముడు వకీల్ సాబ్ ఫేమ్ వేణు శ్రీరామ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కన్నడ నటి సప్తమి గౌడ కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రాన్ని జూలై 4న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు మేకర్స్. ఇప్పటికే ట్రైలర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా సెన్సార్ కంప్లీట్ చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు ఏ సర్టిఫికెట్‌ను అందించింది. ఈ విషయాన్ని చిత్రయూనిట్ సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఈ సినిమాలో లయ, స్వశిక, వర్ష బొల్లమ్మ, సౌరభ్ సచ్‌దేవా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శ్రీ వెంకటేశ్వర బ్యానర్‌పై దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందించారు.






# విజ్జూ..నిన్ను గర్వపడేలా చేస్తా


మైసాపై నటి రష్మిక ఆసక్తిక పోస్ట్ విజయ్ దేవరకొండతో రష్మిక డేటింగ్ అంటూ కొన్నేళ్లుగా రూమర్లు వస్తున్నా వీరు మాత్రం స్పందించ ట్లేదు. ఎప్పటికప్పుడు అడ్డంగా దొరికిపోతూనే ఉన్నారు. తాజాగా రష్మిక చేసిన పోస్టు వీరిద్దరి డేటింగ్ ను కన్ఫర్మ్ చేసేలా ఉంది. రష్మిక తన మైసా సినిమాను అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. ఈ మూవీకి స్టార్ హీరోలు విషెస్ చెబుతున్నారు. తాజాగా విజయ్ దేవరకొండ కూడా ఆమెకు కంగ్రాట్స్ చెబుతూ విషెస్ చెప్పారు. ఇది అద్భుతంగా ఉంటుంది అని ఇన్ స్టా స్టోరీలో పోస్ట్ చేశాడు. దానికి రష్మిక విజయ్ దేవరకొండను ఉద్దేశిస్తూ రిప్లై ఇచ్చింది. 'విజ్జూ ఈ సినిమాతో నిన్ను గర్వపడేలా చేస్తానని మాటిస్తున్నా' అంటూ లవ్ ఎమోజీతో రిప్లై ఇచ్చింది. ఆమే చేసిన ఈ పోస్టు కాస్త వైరల్ అవుతోంది. విజయ్ దేవరకొండను విజ్జూ అంటూ పిలవడం అందరికీ ఆశ్చర్యంగా అనిపిస్తోంది. ఆమె పోస్టు చూసిన వారందరికీ.. ఆమె విజయ్ ను లవ్ చేస్తోందని కన్ఫర్మ్ చేసినట్టే అంటున్నారు. విజయ్ గర్వపడేలా చేయాల్సిన అవసరం ఆమెకు ఏముంది. వీరిద్దరి మధ్య ఏదో ఉంటేనే కదా ఇలాంటి రిప్లై ఇస్తుంది అని అంటున్నారు. ఏదేమైనా రష్మిక, విజయ్ తమ రిలేషన్ ను ప్రకటించకుండా.. చేయాల్సినవన్నీ చేసేస్తున్నారు. ప్రస్తుతం రష్మిక వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఇలాంటి టైమ్ లో లేడీ ఓరియెంటెడ్ సినిమాను చేయడం అందరికీ ఆశ్చర్యంగా అనిపిస్తోంది. ఈ సినిమాలో వయోలెంటిక్ పాత్రలో రష్మిక నటిస్తున్నట్టు తెలుస్తోంది.





# హిట్ టాక్‌లో కన్నప్ప మూవీ

మంచు విష్ణు హీరోగా నటించిన కన్నప్ప సినిమా ఎట్టకేలకు నిన్న ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. కొన్నిసార్లు వాయిదా పడిన ఈ సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి పాజిటివ్ టాక్ సంపాదించింది. సినిమా బాలేదని అనే వాళ్లు ఉన్నా సరే, ఎక్కువ శాతం మాత్రం సినిమా బాగుందని అంటున్నారు. అయితే ఈ సినిమా టీం మాత్రం ఒక ఆసక్తికరమైన పోస్టర్ రిలీజ్ చేయడం చర్చకు తావిస్తోంది. నిజానికి ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ప్రేక్షకులు కూడా థియేటర్లకు వెళ్లి చూడాలనుకుంటున్నారు. చాలామంది చూస్తున్నారు. అయితే ఏకంగా మొదటి రోజే ఇండస్ట్రీ హిట్ కన్నప్ప అంటూ పోస్టర్ రిలీజ్ చేయడంతో ఒక్క రోజులోనే ఇండస్ట్రీ హిట్ స్టేటస్ సాధించిన ఘనత ఈ సినిమాకే దక్కుతుంది అంటూ సోషల్ మీడియాలో కొందరు ట్రోల్ చేస్తున్నారు. ఇండస్ట్రీలో అప్పటివరకు ఉన్న హిట్ సినిమా రికార్డులను ఈ సినిమా తిరగరాసి అత్యధిక కలెక్షన్లు రాబడితే దాన్ని ఇండస్ట్రీ హిట్ అని అభివర్ణిస్తారు. కానీ మంచు విష్ణు సినిమా టీం ఏమని ఆలోచించిందో తెలియదు, కానీ ఏకంగా రెండవ రోజు ఇలా రికార్డు స్థాయిలో ఇండస్ట్రీ హిట్ పోస్టర్ రిలీజ్ చేయడం చర్చకు తావిస్తోంది.






# హరిహరవీరమల్లు ఆలస్యం.. అభిమానుల్లో అసహనం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, నిధి అగర్వాల్ హీరోయిన్‌గా, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'హరిహర వీరమల్లు'. ఈ చిత్రం పై అభిమానులు ఏ స్థాయిలో ఆశలు పెట్టుకున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ ఆ అంచనాలకు మేకర్స్ అనుగుణంగా స్పందించకపోవడంపై అభిమానుల్లో అసంతృప్తి పెరిగిపోతోంది. ఇప్పటికే చాలా కాలం క్రితమే షూటింగ్ పూర్తి అయినప్పటికీ, చిత్ర బృందం నుంచి సరైన అప్డేట్స్ లేకపోవడం అభిమానులకు తీవ్ర నిరాశ కలిగిస్తోంది. ముఖ్యంగా, ఈ వారం ట్రైలర్‌కు సంబంధించి అప్డేట్ వస్తుందని ప్రకటించినప్పటికీ, అది ఇప్పటివరకు విడుదల కాలేదు. వారం ముగియబోతున్నా కూడా కనీసం ఒక టీజర్, పోస్టర్, గ్లింప్స్ లాంటి ఏదైనా చిన్న హింట్ ఇవ్వకుండా, పూర్తిగా నిశ్శబ్దంగా ఉండిపోవడం వలన ఫ్యాన్స్ నిరాశకు లోనవుతు న్నారు. దీంతొ చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా కూడా ప్రమోషన్ పరంగా ఏమీ చేయకపోవడాన్ని అభిమానులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. సినిమా రిలీజ్‌ను మళ్లీ మళ్లీ వాయిదా వేయడమే కాదు, ఇప్పుడు ట్రైలర్ అప్డేట్స్ విషయంలో కూడా అజాగ్రత్తగా వ్యవహరించడం అభిమానులకు నిజమైన 'వర్ట్స్ ఎక్స్‌పీరియన్స్'గా మారుతోంది. ఇప్పటికే సినిమా ఎన్నోసారి వాయిదా పడింది. పవన్ కళ్యాణ్ షూటింగ్ పూర్తి చేసినప్పటికీ సినిమా విడుదలపై ఇప్పటికీ స్పష్టత లేకపోవడం, దానికి తోడు తాజా ట్రైలర్ అప్డేట్ విషయంలోనూ స్పష్టత లేకుండా మేకర్స్ వ్యవహరించడం వల్ల ఫ్యాన్స్ ఆగ్రహంగా ఉన్నారు. మొత్తంగా చూస్తే, 'హరిహర వీరమల్లు'పై ఉన్న హైప్‌ను సద్వినియోగం చేసుకోవడంలో చిత్రబృందం పూర్తిగా విఫలమైందని చెప్పాలి. ఎంత భారీ బ్జడెట్, స్టార్ కాస్ట్ ఉన్నా.. ఇలా అప్డేట్‌లు లేకుండా డిజప్పాయింట్ చేయడం అభిమానులకు నిజంగా బాధ కలిగించే విషయం.

# డిమాండ్ పెంచేసిన శ్రీలీల

పెళ్లి సందడిసినిమాతో తెలుగు సినీ పరిశ్రమకు పరిచయమైన శ్రీలీల ఆ తర్వాత మళ్లీ వెనక్కి తిరిగి చూసుకోవలసిన అవసరం పడలేదు. ఎందుకంటే ఆమెకు వరుస సినీ అవకాశాలు అలా వచ్చి పడ్డాయి. నిజానికి ఆమెకు ఎన్ని హిట్ సినిమాలు ఉన్నాయో అన్ని ఎ÷–లాప్ సినిమాలు కూడా ఉన్నాయి. కానీ ఆమె డిమాండ్ మాత్రం తగ్గడం లేదు, సరికదా ఎప్పటికప్పుడు పెరుగుతోంది. ఇప్పటికే ఆమె రెమ్యూనరేషన్ చాలాసార్లు పెంచింది. తాజాగా బాలీవుడ్ ఆఫర్లు వస్తున్నందున ఆమె ఇప్పుడు మరోసారి రెమ్యూనరేషన్ పెంచినట్లు తెలుస్తోంది. తాజా సమాచారం మేరకు శ్రీలీల ఏకంగా ఏడు కోట్లు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు సినిమా హీరోయిన్‌కి రెమ్యూనరేషన్ అంటే చాలా పెద్ద అమౌంట్ అని చెప్పాలి. అయితే బాలీవుడ్ నిర్మాతలు శ్రీలీలకు ఆ మొత్తం ఇవ్వడానికి ఏమాత్రం వెనకాడడం లేదని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆమె రెమ్యూనరేషన్ భారీగా పెంచింది. అయితే ఆమెకు 7 కోట్లు ఇవ్వడానికి తెలుగు నిర్మాతలు ప్రస్తుతానికి సిద్ధంగా లేరు. అందుతున్న సమాచారం మేరకు ఆమె ఇప్పటివరకు రెండున్నర కోట్లు ఒక్కో తెలుగు సినిమాకి తీసుకునేది. పుష్ప సినిమాలో ఐటమ్ సాంగ్ కోసం మూడు కోట్లు తీసుకుంది. ఇప్పుడు బాలీవుడ్‌లో అవకాశాలు రావడం మొదలుపెట్టాయి కదా అని, డబ్బులు డిమాండ్ చేసి ఏకంగా ఏడు కోట్లు అడుగుతున్నట్లు తెలుస్తోంది. ఒకవిధంగా అఖిల్ అక్కినేని లెనిన్ సినిమా నుంచి బయటకు వెళ్లిపోవడానికి కూడా ప్రధాన కారణం ఇదే అని అంటున్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,